ప్రతిభ = సమయానుకూలముగా ప్రకాశించు బుద్ధి విశేషము.
పండితుడు = శాస్త్రమందు మంచి బుద్ధి గలవాడు (విద్వాంసుడు).
మహాయుగము = కృత, త్రేతా, ద్వాపర, కలియుగాలు కలిసిన కాల పరిమాణము.
నృపాలుడు = నరులను పాలించువాడు. (రాజు)
మర్త్యుడు = మృతి నొందువాడు. (నరుడు)
భాస్కరుడు = కాంతి కలుగజేయువాడు. (సూర్యుడు)
దాశరథి = దశరథుని కుమారుడు. (శ్రీరాముడు)
పయోనిధి = పయస్సును (నీటిని) ధరించునది (సముద్రం)
అబ్జము = నీటియందు పుట్టినది (పద్మము)
మిత్రుడు = అన్ని ప్రాణులయందు స్నేహంతో కూడినవాడు. (స్నేహితుడు)
సంజీవని = మరణించినవారిని బతికించే మందు
పరమేశ్వరి = పరమేశ్వరుని భార్య (పార్వతి)
క్షమాజము = భూమి నుండి పుట్టినది (చెట్టు)
జలజము = నీటి యందు పుట్టినది (పద్మము)
కృష్ణుడు = కృష్ణ (నల్లని) వర్ణం కలవాడు
కృష్ణుడు = భక్తుల హృదయాలను ఆకర్షించేవాడు
గోపాలురు = గోవులను పాలించువారు
అమరులు = మరణము లేనివారు (దేవతలు)
పక్షి = పక్షములు (రెక్కలు) గలది
పుత్రుడు = పున్నామ నరకం నుండి రక్షించువాడు (కొడుకు)
అచ్యుతుడు = చ్యుతి (నాశము) లేనివాడు (కృష్ణుడు)
సరసిజనాభుడు = పద్మము నాభియందు గలవాడు (కృష్ణుడు)
పంకజనాభుడు = పద్మము నాభియందు గలవాడు (కృష్ణుడు)
మాధవుడు = లక్ష్మీదేవి భర్త (విష్ణువు)
నరపతి = నరులకు పతి (రాజు)
క్షత్రియుడు = క్షతి నుండి రక్షించువాడు (రాజు)
రాజు = రంజింపచేయువాడు (నృపుడు)
భర్త = భరించువాడు (పతి)
మనుష్యుడు = మనువు వల్ల పుట్టినవాడు (నరుడు)
అంధుడు = వికలత్వము పొంది కన్నులు కలవాడు (గ్రుడ్డివాడు)
అక్షరము = నాశనము లేనిది (వర్ణము)
విద్యార్థి = విద్యను అర్థించువాడు (ఛాత్రుడు)
ఆంధ్రుడు = ఆంధ్ర రాష్ట్రానికి చెందినవాడు. (తెలుగువాడు)
కన్నడిగుడు = కర్ణాటక రాష్ట్రానికి చెందినవాడు. (కన్నడవాడు)
శిష్యుడు = శాసించుటకు, శిక్షించుటకు తగినవాడు. (విద్యార్థి)
ముకుందుడు = మోక్షాన్ని ఇచ్చువాడు. (విష్ణువు)

## అభ్యాస ప్రశ్నలు

1. 'ఒద్దును ఒరయునది' అనే వ్యుత్పత్తి గల పదం ( 2 )
   1) కమలాప్తుడు 2) కూలంకష
   3) వరిచోదకుడు 4) సారథి
2. 'శంభుడు' దీనికి వ్యుత్పత్తి ( 1 )
   1) సుఖమును కలిగించువాడు
   2) లయమును కూర్చువాడు
   3) తపోనిష్ఠ కలవాడు 4) కైలాసంపై కలవాడు
3. 'కలాపములు కలది' అనే వ్యుత్పత్తి గల పదం ( 2 )
   1) కాదారము 2) కలాపి
   3) నేదారము 4) కూలంకష
4. 'అన్నాదులను అపహరించునది' అనే వ్యుత్పత్తి గల పదం ( 4 )
   1) అన్నార్తి 2) మయూరము
   3) భుజంగం 4) మూషికము
5. 'చేపల వంటి కన్నులు కలది అని వ్యుత్పత్తి గల పదం ( 2 )
   1) అరవిందాక్షి 2) మీనాక్షి
   3) పద్మాక్షి 4) అంభోజాక్షి
6. 'విష్ణువు' దీనికి వ్యుత్పత్తి ( 1 )
   1) అంతటా వ్యాపించి ఉంటాడు
   2) అంతటా లేనివాడు 3) అచలం లేనివాడు
   4) వైకుంఠంలో ఉండేవాడు
7. 'సర్వ ప్రాణులయందు సమభావన కలవాడు, అనే వ్యుత్పత్తి గల పదం ( 3 )
   1) సర్వ ప్రియుడు 2) సకల శుభాంకరుడు
   3) మిత్రుడు 4) రామోదుడు
8. 'పున్నామ నరకం నుండి రక్షించువాడు' అనే వ్యుత్పత్తి గల పదం ( 2 )
   1) పుణ్యుడు 2) పుత్రుడు
   3) ధర్ముడు 4) కుమార్తె
9. 'ఆమరణం లేనివాడు' అనే వ్యుత్పత్తి గల పదం ఏది? ( 4 )
   1) పయోధరులు 2) నిర్ధనులు
   3) దానవులు 4) అమరులు
10. 'వాయువే ఆహారంగా గల ప్రాణులు' అన వ్యుత్పత్తి గల పదం ( 2 )
    1) పాప భావము 2) పవనాంధసులు
    3) పయోధరము 4) పండరీధరము
11. 'తనపదవి నుండి చ్యుతము కానివాడు, అనే వ్యుత్పత్తి గల పదం ( 3 )
    1) అనాది 2) ఆచార్యుడు
    3) అచ్యుతుడు 4) అమృతాంశువు



www.osmanian.com

12. 'పినాకము పాణియందు కలవాడు' అనే వ్యుత్పత్తి గల పదం ( 4 )
1) పీయూషము 2) వయోధరం
3) వయోధి 4) పినాకపాణి

13. 'మంత్రములచే ప్రయోగింపబడునది' అనే వ్యుత్పత్తి గల పదం ( 3 )
1) శస్త్రము 2) మండము
3) అస్త్రము 4) పారమార్థికం

14. 'ఉరస్సుచే ప్రాకునది' అనే వ్యుత్పత్తి గల పదం ( 4 )
1) ఉదరము 2) ఉల్లము
3) ఉల్లేఖము 4) ఉరగము

15. 'మండెడి స్వభావం కలవాడు' అనే వ్యుత్పత్తి గల పదం
1) వయోధి 2) హుతాశనుడు ( 3 )
3) జ్వలనుడు 4) హవ్యవాహనుడు

16. 'ఇందీవరం' దీనికి వ్యుత్పత్తి ఏది? ( 1 )
1) లక్ష్మిచే వరించబడినది
2) సంపదనే వరించబడినది
3) పార్వతిచే వరించబడినది
4) సరస్వతిచే వరించబడినది

17. 'ఆకాశమున మణివంటి వాడు' అనే వ్యుత్పత్తి గల పదం ( 3 )
1) చంద్రుడు 2) శతపత్రము
3) ద్యుమణి 4) శీలాంశుడు

18. 'మిక్కిలి మందిని కలుగజేయువాడు' అనే వ్యుత్పత్తి ( 4 )
1) భీముడు 2) భయంకరుడు
3) భయార్తుడు 4) ఘనంతుడు

19. 'తామరలకు చుట్టము' దీనికి వ్యుత్పత్తి ( 2 )
1) నలినీబాంధవుడు 2) తామరాధీశుడు
3) తామర 4) కమలా ప్రియుడు

20. 'కేదారము' అనే దానికి వ్యుత్పత్తి ( 4 )
1) కననములు కలవి 2) కావ్యములతో నిండినది
3) కేదారంలో ఉండే దైవం
4) నీళ్ళు కట్టి దున్నబడు ప్రదేశము

21. 'దీనిలో అన్ని విశేషంగా సంచరిస్తాయి' అనే వ్యుత్పత్తి గల పదం
1) దైత్యుడు 2) దానవుడు ( 3 )
3) విహాయసం 4) అనంతం

22. 'తిథి నియమం లేకుండా ఇంటికి వచ్చువాడు' అనే వ్యుత్పత్తి గల పదం ( 3 )
1) అవ్యాజము 2) అంతరము
3) అతిథి 4) అభాగ్యుడు

23. 'సుధతో నిర్మించబడినది' అనే వ్యుత్పత్తి గల పదం ( 1 )
1) సౌధము 2) సౌకర్యము
3) సుధము 4) సంపూర్ణం

24. 'తనలో నక్షత్రముల కలది' అనే వ్యుత్పత్తి గల పదం ( 4 )
1) అనంతం 2) ఆలోకం
3) మూషికం 4) అంతరిక్షం

25. 'గురువు దోషాలను కప్పిపుచ్చు స్వభావం కలవాడు' ( 1 )
1) ఛాత్రుడు 2) తనయుడు
3) గుర్వాజ్ఞ 4) గురువు

26. 'హుతమును భుజించువాడు' అనే వ్యుత్పత్తి గల పదం ( 1 )
1) హుతభుక్కు 2) హుతకర్త
3) హవ్యదాత 4) హవ్యభోగి

27. 'దాశరథి' దీనికి వ్యుత్పత్తి . ( 2 )
1) దానాన్ని కల్గించువాడు 2) దశరథుని కుమారుడు
3) దశరథుని భార్య 4) దశ రథములు కలవాడు

28. 'వృకోదరుడు' అనగా ఎవరు? ( 4 )
1) నకులుడు 2) సహదేవుడు
3) అర్జునుడు 4) భీముడు

29. 'నగము' దీనికి వ్యుత్పత్తి ( 2 )
1) ఆకాశం పై కలది 2) గమనము లేనిది
3) నాగాస్త్రం ఉన్నది 4) మంచగమనము కలది

30. 'సుఖదుఃఖాది దురవస్థల నుండి విముక్తిని కలిగించునది' అనే వ్యుత్పత్తి గల పదం ( 1 )
1) మోక్షము 2) సుఖదుఃఖాలు
3) సుఖగామి 4) దుఃఖగామి

31. 'బ్రహ్మ' దీనికి వ్యుత్పత్తి ( 2 )
1) ప్రజలను శిక్షించువాడు
2) ప్రజలను వర్ధిల్ల చేయువాడు
3) ప్రజలను హింసించువాడు
4) ప్రజలను గౌరవించువాడు

32. 'యుధిష్ఠిరుడు' అనగా ఎవరు? ( 2 )
1) భీముడు 2) ధర్మరాజు
3) అర్జునుడు 4) దుశ్శాసనుడు

33. 'రెండు జన్మలు కలవాడు' అనే వ్యుత్పత్తి గల పదం ( 3 )
1) రెండు జన్మలు 2) విప్రుడు
3) ద్విజుడు 4) పురోహితుడు

34. 'మరణంతో కూడినది' అనే వ్యుత్పత్తి గల పదం ( 3 )
1) చైతన్యం 2) మోక్షం
3) సమరం 4) సంతోషం

35. 'ధృతరాష్ట్రుడు' దీనికి వ్యుత్పత్తి ( 4 )
1) ధైర్యం కలవాడు
2) గుడ్డితనం కలవాడు
3) పాండురాజు సోదరుడు
4) ధరింపబడిన రాష్ట్రం కలవాడు



www.osmanian.com

## పొడుపు కథలు

మెదడుకు మేత వేసేవి, ఆలోచనలను ప్రేరేపించేవి, తెలివితేటలకు సానపెట్టేవి, పదును పెట్టేవి, చమత్కారాన్ని, ఆహ్లాదాన్ని కలిగించేవాటిని పొడుపు కథలు అంటారు.

ఈ పొడుపు కథలు గేయ రూపంలోగాని, పద్యరూపంలో గాని, వచన రూపంలో గాని ఉండవచ్చు. వీటిని సృష్టించిన వారెవరో చెప్పటం కష్టం.

ఉదా : **వచన పొడుపు కథ :**

తోకలేని పిట్ట తొంభై ఆమడ పోతుంది - ఏమిటది?

జవాబు : ఉత్తరం (పోస్టుకార్డు)

* అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటికొచ్చింది తైతక్క లాడింది. (చల్లకవ్వం)
* అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటి కొచ్చింది, మహాలక్ష్మిలాగుంది. (గడప)
* అమ్మకడుపున పడ్డాను, అంతా సుఖాన ఉన్నాను, నీచే దెబ్బలు తిన్నాను, నిలువున ఎండిపోయాను, నిప్పుల గుండం తొక్కాను. గుప్పెడు బూడిద అయినాను. (పిడక)
* అగ్గి అగ్గీ ఛాయ, అమ్మ కుంకుమ ఛాయ, బొగ్గు బొగ్గు ఛాయ, పోలిఛాయ కందిపప్పు ఛాయ కాలనేమి ఛాయ, కడసారి తాతయ్య కణితి ఛాయ (గురిగింజ)
* అడవిలో పుట్టాను మేదరింట్లో మెలిగాను వంటినంద గాయాలు కడుపునిండ రాగాలు (మురళి)
* అడవిలో అక్కమ్మ ఆసుబోసింది (సాలీడు)
* అడవిలో అక్కమ్మ గిన్నె గోర్లించుకుంది (పుట్టగొడుగు)
* అడవిలో అక్కమ్మ తల విరబోసుకుంది (ఈతగెల)
* అన్ని దేశాలకు ఇద్దరే రాజులు (సూర్యుడు, చంద్రుడు)
* అడుగులు ఉన్నా కాళ్ళు లేనిది (గజం బద్ద)
* అందమైన అప్పన్న, మూతిలాగి నాకన్నా (మామిడిపండు)
* అందరాని వస్త్రంపై అన్నీ వడియాలే (నక్షత్రాలు)
* అంగుళం ఆకు, అడుగన్నర కాయ (ములక్కాయ)
* అంగుళం గదిలో అరవై మంది నివాసం (అగ్గిపెట్టె)
* అమ్మ పడుకున్నది, బిడ్డ పారాడుతుంది (విసురురాయి)
* అరిచేతి పట్నాన అరవై రంధ్రాలు (జల్లెడ)
* అల్లుడొచ్చాడు, చొక్కా విప్పాడు, నూతిలో దూకాడు (అరటిపండు)
* ఆకాశాన అంగవస్త్రాలు ఆరవేశారు (అరటి ఆకులు)
* ఆకాశాన అరవై ఆరు కొడవళ్ళు (చింతకాయలు)
* ఆడవారికి లేనిది, మగవాడికి ఉన్నది ఏమిటి (మీసం)
* ఆ మనిషికి రెండే కాళ్ళు, ఏడు చేతులు (నిచ్చెన)
* అడుగు వేసే కొలది తోక తరుగుతుంది (సూదీ-దారం)
* ఇంటిలో మొగ్గ, బయట పూవు (గొడుగు)
* ఇళ్ళు లేని పట్నాలు, నీళ్ళు లేని సముద్రాలు (దేశపటం)
* ఈ ఇంటికి ఆ ఇంటికి మధ్యన ఒకటే దూలం (ముక్కు)
* ఊరంతా తిరిగి మూలన కూర్చుంటవి (చెప్పులు)
* ఎందరు ఎక్కినా విరగని మంచం (అరుగు)
* ఎండిన బావిలో పిల్లలు గంతులేస్తారు (పేలాలు)
* ఎక్కలేని మానుకు దిక్కులేని కాపు (మిరపచెట్టు)
* ఎద్దు పడుకొనుంటే, మోకు పారాడుతుంది (గుమ్మడికాయ)
* ఎముక లేని పులి ఏటికి ఎదురుపోయె (జలగ)
* ఎముక లేని పాము పంటపొలాలు ప్రియుడు (వానపాము)
* ఎర్రని కోటలో తెల్లని భటులు (పళ్ళు)
* ఎర్రని పండు తినలేము, కొరకలేము (నిప్పు)
* ఏటిలో కర్రముక్క ఎదురెదుతుంది (పడవ)
* ఏడాకుల మర్రిచెట్టు ఎక్కరాదు, దిగరాదు (జొన్నకర్ర)
* ఏడు కొండల అవతల ఎర్రెద్దు పరుగుతీస్తాడు (సూర్యుడు)
* ఏరాయి వద్దన్నా, ఆ రాయి కావాలి (ఉప్పురాయి)
* ఒక అగ్గిపెట్టెలో ఇద్దరు పోలీసులు (వేరుశనగ కాయ)
* ఒక అరలో ముగ్గురు దొరసానులు (ఆముదపు గింజ)
* కారుగాని కారు - పరుగులో మహాజోరు (పుకారు)
* కాళ్ళు చేతులు ఉన్నా నడవలేనిది (కుర్చీ)
* కాళ్ళులేనోడు కాశీదాకా పోయాడు (పాము)
* కుయ్యడు మెయ్యడు కడివెడు పాలిస్తుంది (తాడిచెట్టు)
* కొడిగుడ్డంత బంగారం ఏనుగు కూడా ఎత్తలేదు (అగ్గి)
* కోస్తే తెగదు, కొడితే పగలదు (నీడ)
* గట్టు కాలంగ - బట్టలు ఎండవేస్తారు (రొట్టెలు)
* గట్టుమీద పోరడు, ముట్టంగానే ఏడుస్తాడు (డప్పు)
* ఒక వైపు తింటూ, ఒక వైపు ఇడుస్తాడు (తిరగలి)
* ఒక స్తంభానికి నలుగురు దొంగలు (లవంగం)
* ఒక్కటి పట్టుకుంటే రెండు ఊగులాడతాయి (తక్కెట)
* దానిపై చేయివేస్తే కరవందే వదలదు (నిప్పు)
* ఒళ్ళంతా ముళ్ళు, కడుపంతా చేదు (కాకరకాయ)
* కందులూరి కామాక్షి కాటుక పెట్టుకుంది (గురువింద గింజ)
* కడుపు నిండా నల్లరాళ్ళు, తెల్లటి పేగులు (సీతాఫలం)
* పరుపు మీద పరుపెక్కింది (విసురు రాయి)
* కథల కామిరెడ్డికి వీపున మోకాళ్ళు (మిడత)
* కళ్ళుండి చూడలేదు, కాళ్ళుండి నడవలేదు (నవ్వారు మంచం)
* కంపలో కోడికదలకుండా గుడ్డు పెట్టింది (పుట్టగొడుగు)
* కదవల నీరు - కదలని పాము - పడగతో ఆడు (దీపం)
* కానరాని అడవిలో కర్రావు మేస్తుంది (పేను)
* కొనరాని విత్తనం, ఘనమైన వృక్షం (మర్రిచెట్టు)
* కాళ్ళున్నా పాదాలు లేనిది (కుర్చీ)
* కన్ను ఉన్నా తల లేనిది (సూది)
* చారల చారల పాపడికి మెత్తని దూది కుచ్చు (ఉడుత)
* చారెడు కుండలో మానెడు పగడాలు (దానిమ్మ)



www.osmanian.com

* చిప్పెడు నీళ్లలో చిలకమ్మ జలకాలాడు (కజ్జికాయ)
* చిటారుకొమ్మన అరవై ఆరు కొడవళ్లు (చింతకాయలు)
* చిట్టిపొట్టి చిన్నదానింటికి చిన్న కన్నమైన లేదు (గుడ్డు)
* చిట్టడవిలో చిన్నది షికారు చేస్తుంది (పేను)
* చిట్టచివరి కొమ్మలలో చిలక గుడ్లుపెట్టింది (నేరేడుపండు)
* చిన్నపిల్లవానికి కుచ్చుల కుళాయి (ఉల్లిపువ్వు)
* చీపురికట్టతో సింగారించుకొంటుంది (ముంగిలి)
* చుట్టింటి లోపలికి దారేలేదు (కోడిగ్రుడ్డు)
* చుట్టమై చూడవస్తే, దయ్యమై పట్టుకున్నాడు (అద్దం)
* చూపులేని కన్ను సుందరమైన కన్ను, తోటలేని కన్ను తోక కన్ను, కన్ను గాని కన్ను కాలకంఠుని కన్ను (నెమలి)
* చూస్తే ఒకటి, చేస్తే రెండూ, తలకూ, తోకకూ ఒకటే టోపి చెప్పండీ, ఇది చెప్పండీ (కలం)
* జీడివారి కోడలు సిరిగల వారికి ఆడపడుచు వయసులో కులికే వయ్యారి వైశాఖమాసంలో వస్తుంది. (మామిడిపండు)
* చెక్కని స్తంభం – చేతి కందదూ, చెయ్యని కుండా పొయ్యని నీళ్ళూ, చెయ్యని సున్నం – తియ్యని బెల్లం (కొబ్బరి)
* గది నిండా రత్నాలు, గదికి తాళం (దానిమ్మపండు)
* గుప్పెడంత గువ్వ దాని కడుపునిండా రాళ్ళు (జాంకాయ)
* గరిక పోచలపై గాడిదలు నాట్యమాడేను (పేను)
* గాలి జీవనం, కళ్ళ మధ్య పావనం (ముక్కు)
* గాలి గండమేగాని దానికి నీటి గండం లేదు (చేప)
* గింత పిట్ట, గిన్నెడు గుడ్లు పెడుతుంది (రూపాయి)
* గుండు మీద గుండు ఎంత పెట్టినా నిలవదు (కోడిగుడ్డు)
* గుడిసె కాలుతుంటే గుడ్డలు ఆరవేస్తారు (దోసె)
* గుప్పెడు గువ్వకు బారెడు తోక (కలువపువ్వు)
* గుప్పెడు శనగల్లో ఒకటే రాయి (చందమామ)
* గూటిలో గువ్వ గుంజినా రాదు (నాలుక)
* చకచక పోయేవి రెండు, గట్టెక్కి చూసేవి రెండు, అందిపుచ్చుకునేవి రెండు, ఆలకించేవి రెండు (కాళ్ళు, కళ్ళు, చేతులు, చెవులు)
* చక్కటి ముల్లు కండెకు మున్నూరు దొంగలు (సజ్జకంకి)
* చక్కని మానుకు కొమ్మలే లేవు (గడ్డపార)
* చక్కనమ్మా చిక్కినా అందమే (సబ్బు)
* చక్కని చిన్నవాడికి పచ్చని గొడుగు (తాడిచెట్టు)
* చచ్చిన ముసలమ్మకు కడుపొచ్చింది (బస్తా)
* చీకటింట్లో జడల దయ్యం వేలాడుతుంది (ఉట్టి)
* చూస్తే గజిబిజి, తింటే కరకర (జంతిక)
* చూచేవి చెప్పలేవు చెప్పేది చూడలేదు (కళ్ళు, నోరు)
* చెట్టుకు పుట్టని కాయ కరకరలాడే కాయ (కజ్జికాయ)
* చెరువు నిండే, పాము మండె (దీపం)
* చెప్పి రానిది, చెప్పి పోనిది (వర్షం, ప్రాణం)
* చేతికి దొరకనిది, ముక్కుకు దొరుకుతుంది (వాసన)
* చేత్తో పారేసి, నోటితో ఏరుకుంటారు (అక్షరాలు)
* చేనులో చెక్కుతాడు, చూరులో ఇరుక్కుంటాడు (పార)
* జల్లెడు పూవుల్లో జగన్నాథుడు (చంద్రుడు)
* జానెడు గుంటలో మానెడు పగడాలు (నిప్పుల కుంపటి)
* జీవం ఉంది, రూపం ఉంది కాని కదలలేదు (గుడ్డు)
* జోడు గుర్రాల మీద ఒక్కడే రాజు (పావుకోళ్ళు)
* డొంకలో ఇంపయిన మెలికల పాము (దారి)
* తట్టెడు పేగులు, నాలుగు కాళ్ళు (మంచం)
* తడిస్తే గుప్పెడు, ఎండితే గెట్టెడు (దూది)
* తన శరీరాన్ని తానే తింటుంది (కొవ్వొత్తి)
* తలకాయ కిందకు, కాళ్ళు మీదకు (గబ్బిలం)
* తలకాయ గూట్లో దాచేవాడు (తాబేలు)
* తల ఉన్నా కళ్ళు లేనిది (గుండుసూది)
* తెల్లని పొలములో నల్లని విత్తనాలు, చేతితో చల్లడం, నోటితో ఏరుకోవడం (పుస్తకం)
* తలుపుచాటున ముగ్గురు దొంగలు (రోకళ్ళు)
* తలుపుల సందున మెరుపుల గిన్నె (దీపం)
* తవ్వని గుంట, కురవని నీరు (నోరు, లాలాజలం)
* తాతతో తిరిగొచ్చి మూల నిల్చుంటాడు (కర్ర)
* తేరు నడుస్తుంటే పూలు రాలతాయి (తిరగలి)
* దాని పొట్టలో తెల్లని చొక్కలు తొడిగిన నల్ల దొరలు (సీతాఫలం)
* దాని మొదలు చెరకు మొదలు, దాని ఆకు తామరాకు, దాని పూత మేడి పూత, దాని కాత గజ్జికాత (ఆముదపు చెట్టు)
* తెల్లని పోలీసుకు నల్లని టోపి (అగ్గిపుల్ల)
* తొడిమలేని పండు, ఆకులేని పంట (విభూది పండు)
* తోలు తియ్యన్న, గుండు మింగన్న (అరటి పండు)
* దమ్మిడి గుర్రం – దమ్ములేపింది (సాంబ్రాణి)
* దుగ్గాణి గుర్రం దుమ్ములేపె (బీడి)
* దేహమెల్ల కన్నులు దేవేంద్రుడ్ని గాను నరుడు తోడులేక నడువలేను నేను ప్రాణిని కాను పట్టి ప్రాణుల చంపుతా మరి నేనెవరిని తెలుసుకోండి (వల)
* దోసెడు ఇంట్లో దొర కూర్చుంటాడు (దీపం వత్తి)
* నడవలేని బర్రె నాలుగుశేర్ల పాలు ఇస్తుంది (తాటిచెట్టు)
* నడచిపోయే నల్లరాతికి నాలుగు కాళ్ళు (గెదె)
* నల్లగుండు కింద నలుగురు దొంగలు (గెదె పొదుగు)
* నల్లటి నాంచారికి నాలుగు చెప్పులు, నెత్తిన గుండు (లవంగం)
* నల్లని చెరువులో ఎర్రని తామర (దీపం)
* నల్లని రాతికింద ఇద్దరు దొంగలు (మేక పొదుగు)
* నాలుగు కర్రల మధ్య నల్లరాయి (పలక)
* నిటారుగా నిలుచుని పాలిచ్చేది (తాటి చెట్టు)
* నిద్రలేని వయ్యారి – కులుకుతూపారే వయ్యారి (నది)
* నీడొక్కలో నాకాళ్ళు నాట్యమాడుతున్నాయి (మగ్గం)



www.osmanian.com

* నున్నని స్తంభం దాన్ని ఎక్కలేరు దిగలేరు (సూది)
* నూనె మూకుడు నూటొక్క చిల్లు (జల్లెడ)
* నూరుగురు అన్నదమ్ములకు ఒకటే మొలతాడు (చీపురు)
* నూరు చిలుకలకు ఒకటే ముక్కు (ద్రాక్షగుత్తి)
* నేలపై కూలవేస్తారు గాని లేవలేరు (ముగ్గు)
* పత్రాలు ఉన్నా కొమ్మలు లేనిది (పుస్తకం)
* పచ్చని చెట్టుకింద ఎర్రటి చిలుక (మిరపపండు)
* పచ్చనిమేడ, తెల్లని గదులు, నల్లని దొరలు (సీతాఫలం)
* పచ్చికలో పిచ్చుక, పట్టుకుంటే గిచ్చిపెట్టు (మొగలిపూవు)
* పచ్చని పాముకు తెల్లని చారలు (పొట్లకాయ)
* పచ్చని బావికి రత్నాల ముగ్గులు (విస్తరాకు)
* పచ్చని పెట్టెలో విచ్చుకో నుందీ, విచ్చుకోకపోతేనూ గుచ్చుకుంటుంది. (మొగలిపువ్వు)
* పళ్ళు ఉన్నా నోరు లేనిది (రంపం)
* ప్రయాణమైతే పమిట పట్టుకుపోతాడు (దారి)
* ప్రాణం మాత్రం లేదు, మాట్లాడుతుంది (రేడియో)
* పిట్ట గుప్పెడు – తోక బారెడు (కలువపూవు)
* పిడికెడంత పిండిని పదిమంది కూడా తినలేరు (సున్నం)
* పిల్ల చిన్నదైనా కట్టిన చీర లెక్కువ (ఉల్లిపాయ)
* పువ్వు పుల్లగుండు, గుండు నల్లగుండు (చింతకాయ)
* పుట్టెడు శనగలలో ఒకటేరాయి (చందమామ)
* పూతలేని మాను దిక్కులేని కాయలుకాచు (మేడిచెట్టు)
* పొదుగాటి మానుకు మోపెడు తీగలు (వెంట్రుకలు)
* బంగారు చెంబులో వెండి గచ్చకాయ (పనస గింజ)
* బట్టలు విప్పి బావిలో దూకుతుంది (అరటిపండు)
* బ్రతికి వుండి గోతిలో కూర్చునేవాడు (సాలెవాడు)
* బంగారు చెరువులో వెండి ముంత (వడ్లగింజ)
* బండమీద కొట్టి వెండిని బయటకు తీస్తారు (టెంకాయ)
* బక్కవానికి బారెడు చొక్కా (టేగ)
* బాటకు బంధం, నల్లపూసల అందం (చీమలబారు)
* బారెడు బాపనికి శరీరమంత రుద్రాక్షలే (గోగుచెట్టు)
* బోడోని గుడిసెలో బొచ్చోడు దాగున్నాడు (కోడిపిల్ల)
* భూమాతకు దేవుడు పట్టిన గొడుగు (ఆకాశం)
* భూమాతకు ముద్దుబిడ్డ, ఆకాశపు జున్నుగడ్డ, రాత్రివేళ రాజరికం – పగలయితే పేదరికం (చంద్రుడు)
* భూమిలో పెరిగింది బుడ్డిచెంబు (కంద)
* మచ్చల మచ్చల ఆవును తోలేవారే లేరు పట్టేవారు లేరు (పులి)
* మద్ది మానుకు మోపుడు తీగలు (తలవెంట్రుకలు)
* మా మామ కొడుక్కి తలలేదు, కాళ్ళులేవు (చొక్కా)
* మారుతట్టు మల్లప్ప నా ముడ్డి గిల్లప్ప? (గోరుచిక్కుడుకాయ)
* ముక్కుమీది కెక్కు ముందర చెవులు నొక్కు టక్కు నిక్కుల సొక్కు జారిందంటే పుటుక్కు (కళ్ళజోడు)
* ముఖం మీద సూర్యుడుదయించాడు (బొట్టు)
* ముఖం ఉన్నా మెడ లేనిది (నది)
* ముద్దుల గుమ్మకు మోపెడు తీగలు (జడ)
* ముందు ముద్దులు – వెనుక పిసుకుళ్ళు (మామిడిపండు)
* ముగ్గురు దొరలకు ఒకటే టోపి (తాటికాయ)
* ముడ్డిలేని కోడి గుడ్డు పెట్టింది (నత్త)
* ములుకోల కర్రకు మున్నూరు ముత్యాలు (సజ్జకంకి)
* మూడుకాళ్ళ రాయుడు, ముంతంత దేవుడు (కొబ్బరికాయ)
* మూత తెరిస్తే ముత్యాల సరాలు (పళ్ళు)
* మూతలేని భరణిలో మున్నూరు రత్నాలు (దానిమ్మ పండు)
* మూటవిప్పితే ముక్కు పట్టుకుంది (ఇంగువ)
* మేకల్ని తోలేసి తాడికల్లు పాలు పిండుతారు (తేనెపట్టు)
* మొగుణ్ణి కొట్టి మొగసాల తిరుగుతుంది (తిరుగలి)
* మొగము లేనిది బొట్టు పెట్టుకొంది (గడప)
* మోకాలి లోతులో మొండోడు పొర్లాడు (మజ్జిగకవ్వం)
* రసరసాలు తినే రారాజుకు పేగులే లేవు (రుబ్బురోలు)
* రాత్రి పక్కలోకి – ఉదయం కుప్పలోకి (మల్లెపూలు)
* రూక లెంచలేము, చాప చుట్టలేము (నక్షత్రాలు)
* రూపాయి వెడల్పు, జగము లోతు (జంతికెల గొట్టం)
* వంకలెన్ని వున్నా పరుగులు తీసేది (నది)
* ప్రాణం లేని వెయ్యికళ్ళ జంతువు వేటాడబోయింది (వల)
* వేయి కళ్ళుగల దేవేంద్రుడికి చూపేలేదు (మంచం)
* శాఖలు ఉన్నా ఆకులు లేనిది (సంస్థ)
* సుట్ల సుట్ల బావికాడా, సుందరమ్మ తోటకాడా ఆకుపుట్టె, పోకపుట్టె కొడుకును కొట్టేసి కోడలు ముండ మోసె (అరటి చెట్టు)

## అభ్యాస ప్రశ్నలు

1. 'మెదడుకు మేత వేసేవి, ఆలోచనలను ప్రేరేపించేవి ( 1 )
   1) పొడుపు కథలు 2) జీతీయాలు
   3) సామెతలు 4) వార్తికములు
2. 'నిగూఢార్థాన్ని ప్రకటించేవి' : మనోవికాసాన్ని కలిగించేవి ( 3 )
   1) పద్యాలు 2) సూత్రాలు
   3) పొడుపు కథలు 4) వార్తికములు
3. 'చిటారు కొమ్మన మిఠాయి పొట్లం' ఇది ఏ వాక్యం ( 4 )
   1) సామెత 2) జాతీయం
   3) సూత్రం 4) పొడుపు కథ
4. కడుపునిండా నున్నం – నున్నంలోవల నల్లరాళ్ళు ఏమిటది ( 2 )
   1) జామ 2) సీతాఫలం 3) పొట్లకాయ 4) దానిమ్మ
5. కన్నుగాని కన్ను, అడవి యందు నుండు, నూరు కండ్లు నుండ – ఏమిటది ( 1 )
   1) నెమలి కన్ను 2) పాము
   3) సూది 4) సూర్యుడు



www.osmanian.com

6. 'అంగుళం ఆకు - మూరెడు కాయ' ఏమిటది ( 4 )
1) సొరకాయ 2) కొబ్బరి కాయ
3) తాటికాయ 4) ములక్కాయ

7. 'ఎంత దానం చేసినా అంతకంతకూ పెరిగేది' ఏమిటది (2)
1) ధాన్యం 2) విద్య 3) బంగారం 4) రజతం

8. పచ్చని పెట్టెలో విచ్చుకుంటుంది. తెచ్చుకోబోతే గుచ్చుకుంటుంది. ఏమిటది? ( 4 )
1) గులాబి పువ్వు 2) తామరపువ్వు
3) చామంతి పువ్వు 4) మొగలి పువ్వు

9. 'గోడమీద బొమ్మ గొలుసుల బొమ్మ - వచ్చి పోయేవారికి వడ్డించు బొమ్మ ఏమిటది? ( 3 )
1) పాము 2) చీమ 3) తేలు 4) బల్లి

10. 'అంగట్లో కొంటారు. ముందర పెట్టుకొని ఏడుస్తారు' ఏమిటది
1) దోసకాయ 2) ఉల్లిపాయ ( 2 )
3) వంకాయ 4) ముల్లంగి

11. 'చిటారు కొమ్మన మిఠాయి పొట్లం' - ఏమిటది ( 2 )
1) ములక్కాయ 2) తేనెతుట్టె
3) శనగకాయ 4) పక్షిగూడు

12. 'అమ్మ అంటే అతుక్కుంటాయి, నాన్న అంటే విడిపోతాయి ఏమిటది? ( 4 )
1) నాలుక 2) చిలుకలు 3) చెవులు 4) పెదవులు

13. 'కంపలో పెంకు - పెంకులో శంఖం - శంఖంలో నీరు' ఏమిటది? ( 2 )
1) పనసకాయ 2) కొబ్బరికాయ
3) సొరకాయ 4) బీరకాయ

14. 'అంబులో పుట్టింది - జంబులో పెరిగింది అరచేతి కొచ్చింది - అంతరించిపోయింది - ఏమిటది? ( 1 )
1) పేను 2) కుక్క 3) దోమ 4) చీమ

15. 'తోకలేని పిట్ట తొంభై ఆమడలు పోతుంది.' ఏమిటది ( 2 )
1) కాగితం 2) ఉత్తరం 3) పుస్తకం 4) చీపురు

16. ఇంటికి కన్ను, కంటికి కన్ను, మింటికి కన్ను ఇల్లంతా వెలుగు నిచ్చు' ఏమిటది ( 2 )
1) చీపురు 2) దీపం 3) తమలపాకు 4) అప్పడం

17. 'ఇంతింతాకు, బ్రహ్మాంతాకు పెద్దలు పెట్టిన పేరంటాకు'
1) మాంగళసూత్రం 2) అప్పడం ( 1 )
3) నగ 4) చింతపువ్వు

18. 'తెల్లని పొలంలో నల్లటి విత్తనాలు - చేత్తో చల్లుతారు, నోటితో ఏరుతారు ( 2 )
1) చేప 2) పుస్తకం 3) పంది 4) తేలు

19. 'చెయ్యని కుండ పొయ్యని నీళ్ళు - వెయ్యని సున్నం, తెల్లగనుండి ఏమిటది? ( 2 )
1) ఆనపకాయ 2) కొబ్బరికాయ
3) వంకాయ 4) దోసకాయ

20. 'ఆకాశంలో పటం, అందమైన పటం, తోక ఉన్న పదం, తొంగిచూచూ పటం ( 4 )
1) వెన్నెల 2) చంద్రుడు 3) అరిటాకు 4) గాలిపటం

## సామెతలు

1. సూటిగా చెప్పదలచుకున్న విషయ వివరణకు సహాయకారి సామెత.
2. విషయం మనస్సుకు బాగా హత్తుకుని పోయేటట్లు పోలికతోనే, దృష్టాంతంతోనో, చెవికి ఇంపుగా చెప్పబడేది సామెత.
3. సంప్రదాయం, వినప్రియత్వం, అనుభవ వివేకం గల సూక్తులే సామెతలు.
4. సామెతలకు ఇతర భాషల్లోని పేర్లు.

| | | |
|---|---|---|
| 1. ఇంగ్లీషు | - | Proverb |
| 2. సంస్కృతం | - | లోకోక్తి |
| 3. తమిళం | - | పళమొళి |
| 4. కన్నడం | - | గాది |
| 5. అరబ్బీ | - | మతాల్ |

అంగటిలో అన్నీ ఉన్నాయి. అల్లుని నోట్లో శని.
అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు.
అందరి పండ్లకు అర్రులు చాచినట్లు
అందరికీ నేను లోకువ నాకు నంబి లోకువ
అందరిదీ ఒకదారి ఉలిపి కట్టెదొర దారి
అందితే సిగ అందకపోతే కాళ్ళు
అంధునకు అద్దం చూపినట్లు
అంబలి తాగేవాడికి మీసాలు ఎత్తే వాడొకడు
అగడ్తలో పిల్లికి అదే వైకుంఠం
అగ్గిమీద గుగ్గిలం అయినట్టు
అగ్నికి వాయువు తోడయినట్లు
అగ్నిలో మిడత పడినట్లు
అగ్నిహోత్రములో ఆజ్యం పోసినట్లు
అడవిలో కాచిన వెన్నెల ముదిమిని చేసిన పెళ్ళి
అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు
అడిగేవాడికి చెప్పేవాడు లోకువ
అడ్డాలనాటి బిడ్డ గాని గడ్డాల బిడ్డ గాదు
అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న
అతి రహస్యం బట్టబయలు
అదిగో అంటే ఆరు నెలలు
అదిగో తోక అంటే ఇదిగో పులి
అద్దం అబద్ధం ఆడుతుందా
అద్దెకు వచ్చిన గుర్రం అగడ్త దాటుతుందా?
అద్దం మీద ఆవగింజ


www.osmanian.com

అనుమానం పెనుభూతం
అనుభవము ఒకరిది ఆర్భాటం మరొకరిది.
అన్నపు చొరవే గాని అక్షరం చొరవ లేదు
అన్నీ సాగితే రోగమంత భోగము లేదు
అప్పు చేసి పప్పు కూడు
అప్పులేనివాడే అధిక సంపన్నుడు
అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి
అయిన వారికి ఆకుల్లోనూ, కాని వారికి కంచాల్లోను
అయిపోయిన పెళ్ళికి మేళాలెందుకు
అయ్యవారిని చేయబోతే కోతయ్యింది
అరఘడియ భోగం ఆర్నెల్ల రోగం
అరచేతిలో వైకుంఠం చూపినట్లు
అవ్వ కావలెను, బువ్వ కావలెను
అరటిపండు వలసి చేతిలో పెట్టినట్లు
ఆకలి ఆకాశమంత నోరు సూది బెజ్జమంత
ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు
ఆకాశానికి నిచ్చెన వేయుట
ఆడేకాలు, పాడే నోరు ఊరకుండదు
ఆలులేదు, చూలు లేదు కొడుకు పేరు సోమలింగం
ఆడబోయిన తీర్థమెదురైనట్టు
ఆడలేనమ్మ మద్దెల ఓడు అన్నదట
ఆత్రగానికి బుద్ధి మట్టు.
ఆదిలోనే హంసపాదు
ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ
ఆయాసం ఒకరిది, అనుభవం మరొకరిది
ఆరు నెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు.
ఆశకు అంతులేదు.
అంగట్లో అరువు, తలమీద బరువు
అంగిట బెల్లము, ఆత్మలో విషం
అంచుడాబే గాని కోకడాబు లేదు
అ ఆ లు రావు. అగ్రతాంబూలం కావాలి.
అందరి ద్రాక్షపళ్ళు పుల్లన అన్నట్లు
ఆశ సిగ్గెరగదు, నిద్ర సుఖమెరుగదు
ఇంట గెలిచి రచ్చ గెలువు
ఇంటికన్నా గుడి పదిలం
ఇంటి కల ఇల్లాలే చెబుతుంది
ఇంటి చక్కదనం ఇల్లాలే చెబుతుంది
ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు
ఇంటి పిల్లికి పొరుగు పిల్లి తోడు
ఇంటి పేరు కస్తూరి, ఇంటిలో గబ్బిలాల కంపు
ఇంటిలో ఈగల మోత, బయట పల్లకీల మోత
ఇంటిలో తిని, ఇంటివాసాలు లెక్కపెట్టినట్లు
ఇంత బ్రతుకు బ్రతికి ఇంటెనుక చచ్చినట్లు
ఇంట్లో పులి, వీధిలో పిల్లి
ఇల్లలకగానే పండుగ అవుతుందా!
ఇచ్చేవాణ్ణి చూస్తే చచ్చిన వాడు లేచాడు
ఇల్లు ఇరకటం, ఆలు మర్కటం
ఇల్లు కట్టి చూడు, పెళ్ళి చేసి చూడు
ఇసుక తక్కెడ పేడ తక్కెడ
ఈతకాయతో తాటికాయ
ఈనగాచి నక్కలపాలు చేసినట్లు
ఉట్టి కట్టుకు ఊరేగుతారా!
ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కుద్దా
ఉడతకేలరా ఊళ్ళో పెత్తనం
ఉడత ఊపులకు కాయలు రాలునా
ఉన్నమాటంటే ఉలుకెక్కువ
ఉపకారానికి పోతే అపకారం ఎదురైనట్టు
ఊరు పొమ్మంటుంది, కాడి రమ్మంటుంది
ఊరికే వస్తే మావాడు మరొకడున్నాడు
ఊరంతా చుట్టాలు, ఉట్టి కట్ట తావులేదు
ఉలి దెబ్బ తిన్న శిలే శిల్పం అవుతుంది
ఎంచబోతే మంచమంతా కంతలే
ఎంచినా ఎరువేది అంటే యజమాని పాదమే
ఎంతవారలైనా కాంతదాసులే
ఎక్కడైనా బావగాని, వంగతోటకాడ మాత్రం కాదు
ఎండకాచిన చోటే వెన్నెల కాచేది
ఎక్కిరించబోయి వెల్లికిలా పడ్డాదంట
ఎలుకలకు పిల్లి సాక్ష్యం చెప్పినట్లు
ఎనుబోతు మీద వాన కురిసినట్లు
ఎవరిగోతిలో వారే పడతారు
ఏటి ఈతకు లంక మేతకు సరి
ఎగదీస్తే బ్రహ్మ హత్య , దిగదీస్తే గో హత్య
ఎద్దును అడిగా గంత కట్టేది
ఏరను చూపి చేపను లాగినట్లు
ఎవరిబిడ్డరా ఎక్కెక్కి ఏడుస్తుంది
ఎవరికి వారే యమునా తీరే
ఎవరి వెర్రి వారికి ఆనందం
ఏ ఎండకాగొడుగు, ఏ గాలికి ఆ చాప.
ఏకు అయివచ్చి మేకు అయిన తీరు
ఏకులు పెడితే బుట్ట చినుగుతుందా!
ఏ గూటి చిలుక ఆ గూటి పలుకు పలుకుతుంది
ఏ పుట్టలో ఏపాముందో!
ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసినట్లు
ఏట్లో వేసిన ఎంచి పారవేయాలి



www.osmanian.com

ఏటి ఆవలి ముత్యాలు తాటికాయలంత అన్నట్లు
ఏ పాట తప్పినా సాపాటు తప్పదు
ఏనుగు మీద దోమ వాలినట్లు
ఐశ్వర్యానికి అంతం లేదన్నట్లు
ఒక వరలో రెండు కత్తులు ఇమడవు కదా!
ఒక చెయ్య తట్టితే చప్పుడు అవుతుదా!
ఒకే దెబ్బకు రెండు పిట్టలు
ఒంటికి ఓర్చలేనమ్మ రెంటికి ఓర్చునా
ఒక కలగంటే తెల్లవారుతుందా?
ఒక దెబ్బకు రెండు పిట్టలు
ఓడలు బండ్లు అగును, బండ్లు ఓడలు అగును.
కంచు మోగునట్లు, కనకంబు మ్రోగునా
కడుపు నిండిన వానికి గారెలే చేదు
కత్తి పోటు తప్పినా కలం పోటు తప్పదు
కననిది బిడ్డగాదు, కట్టనిది చీరకాదు
కలిగిన వానికి అందరూ చుట్టాలే
కామెర్ల రోగికి లోకమంతా పచ్చనే
కాలే కడుపుకు మండే గంజి
కంచం అమ్మి మట్టెలు కొన్నట్టు
కంచే చేను మేస్తే ఏలాగు!
కందకు లేని దురద కత్తిపీట కెందుకు?
కక్కు వచ్చినా కళ్యాణ గడియ వచ్చినా ఆగవు
కట్టె వంకరను పొయ్యి తీరుస్తుంది
కడవంత గుమ్మడికా కత్తిపీటకు లోకువ.
కత్తి మీద సాము
కన్ను ఉండగా పాప తీయుట
కయ్యానికయినా వియ్యానికయినా సమవుజ్జీ ఉండాలి
కలిమిలేములు కావడి కుండలు
కాకరచెట్టుకు పానకం పోసినట్టు
కాకి బిడ్డ కాకికి ముద్దు గదా!
కాకి ముక్కుకు దొండపండు
కాకి గూటిలో కోయిల పిల్ల వలె
కాగలకార్యం గంధర్వులే తీర్చురు
కాచే చెట్టుకే రాళ్ళ దెబ్బలు
కార్యం అయ్యేదాకా గాడిద కాళ్ళైనా పట్టాలి.
కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి.
కాలు జారినా తీసుకోగలం నురు జారితే తీసుకోలేం.
కాశీకి పోయినా కర్మ తప్పదు
కాశీకి వెళ్ళి గాడిద గుడ్డును తీసుకువచ్చినట్టు
కాసుంటే మార్గం ఉంటుంది.
కీలెరిగి వాత పెట్టినట్టు
కుక్క కాటుకు చెప్పుదెబ్బ

కుక్క తోక పట్టుకొని గోదారీదినట్టు.
కూటికి పేదయితే గుణానికి పేదా?
కూర ఎంతైనా కూడు కాదు.
కూసేగాడిద వచ్చి మేసే గాడిదను చెడగొట్టినట్లు.
కొండంత తెలివి కంటె గోరంత కలిమి మేలు!
కొండ నాలుకకి మందువేస్తే ఉన్న నాలుక ఊడింది.
కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు
కొండవీటి చేంతాడంత
కొంపలంటుకున్న తరువాత నుయ్యి తవ్వుట.
కొట్టి కోలాహలం చేసినట్టు
కొత్త అప్పుకుపోతే పాత అప్పు బయటపడ్డట్టు
కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు
కొన్నది వంకాయ కొసరింది గుమ్మడికాయ
కొరివితో తల గోక్కున్నట్టు.
కొత్తొక వింత, పాతొక రోత
కొనగా తీరనిది కొసరగా తీరునా!
కోడి గుడ్డుకు ఈకలు లాగినట్టు
కోడినలుపైనా గుడ్డు తెలుపే
కోడిగుడ్డు పగలకొట్ట గుండ్రాయి కావలెనా?
కోతికి అద్దం చూపినట్లు
కోటి విద్యలు కూటి కొరకే
కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డునాకినట్టు
కోతికి కొబ్బరికాయ దొరికినట్టు
కోతి పుండు బ్రహ్మరాక్షస.
క్షేత్ర మెరిగి విత్తనం, పాత్ర యెరిగి దానం.
గతిలేనమ్మకు గంజియే పానకం.
గంతకు తగిన బొంత.
గతిలేనమ్మకు మతిలేని మొగుడు.
గాజుల బేరం బువ్వకు సరి.
గాడిదకు గడ్డివేసి, ఆవును పాలిమ్మన్నట్లు
గాడిద పుండుకు చూడిద మందు
గాలిలో మేడలు కట్టినట్లు
గుణ్ణానికి గుగ్గిళ్ళు తిననేర్పవలెనా
గొడ్డె ఏడిస్తే తోడేలుకు విచారమా
గుండ్రాయిదాస్తే పెళ్ళి ఆగిపోతుందా!
గుడినీ గుడిలో లింగాన్ని మింగేశాడు.
గుడ్డి కన్నా మెల్ల మేలు.
గుడ్డి ఎద్దు చేనులో పడ్డట్టు.
గుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించినట్టు
గురువుకే పంగనామాలు పెట్టినట్టు.
గుర్రం గుడ్డిదైనా దాణా తప్పదు.
గోచీకి పెద్దది అంగవస్త్రానికి చిన్నది


www.osmanian.com

గోటితో పొయ్యేది గొడ్డలి దాక వచ్చింది
గోడలకు చెవులుంటాయి
గోరంత దీపం కొండంత వెలుగు
గోరు చుట్టు మీద రోకటి పోటు
చంద్రునికో నూలుపోగు
చందమామను చూచి కుక్కలు మొరిగినట్లు.
చక్కనమ్మ చిక్కినా అందమే!
చచ్చిన వాని కళ్ళు చారెడు
చచ్చిన వాని పెళ్ళికి వచ్చిందే కట్నం
చదవేస్తే ఉన్న మతి పోయినట్లు
చపకింద నీరులాగా!
చింత చచ్చినా పులుపు చావదు.
చిత్తం శివుడి మీద భక్తి చెప్పుల మీద.
చీకటి కొన్నాళ్ళు, వెన్నెల కొన్నాళ్ళు.
చెవిటి వానివద్ద శంఖం ఊదినట్లు.
చెట్టుముందా విత్తు ముందా అన్నట్లు
చక్కెర పందిట్లో, తెనెవాన కురిసినట్లు.
చేతిలోది లేత చేలోది ముదరు.
చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవ.
జుట్టున్నమ్మ కొప్పెంతైనా పెడుతుంది.
జోగీయోగీ రుచుకుంటే బూడిద రాలుతుంది.
డబ్బులేని వాడే ముందు పడవక్కేది!
తడిగుడ్డతో గొంతు కోయుట.
తనదాకవస్తేగాని తలనొప్పి బాధ తెలీదు!
తన దీపమని ముద్దు పెట్టుకొన్నట్లు.
తన్నితే బూరెల గంపలో పడ్డట్లు.
తన్నుమాలిన ధర్మం మొదలు చెడ్డ బేరం.
తల తాకట్టు పెట్టుట.
తలపాగా చుట్టడం రాక తల వంకరన్నట్లు.
తలప్రాణం తోకకు వచ్చుట.
తలుపులేని ఇంట్లో కుక్క దూరినట్లు.
తన బలము కన్నా స్థాన బలము మిన్న
తల్లి పుట్టిల్లు మేనమామ దగ్గర పొగిడినట్టు
తల్లిగూనిదైతే పిల్లగూనిదౌనా!
తాచెడ్డ కోతి వనమెల్ల చెరచినట్లు.
తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు.
తాడిచెట్టు కింద పాలు తాగినట్టు
తాడిని తన్నువాడిని తలదన్నే వాడుంటాడు.
తాతకు దగ్గులు నేర్పదగునా!
తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు.
తాను వలచింది రంభ, తా మునిగింది గంగ.
తానొకటి తలస్తే దైవమొకటి తలచును.
తిగిబోతూ రుచి అడగనేల!
తిండికి ముందు తగువుకు వెనుక.
తిలా పాపం తలో పిడికెడు.
తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.
తుపాకి కడుపున ఫిరంగి పుట్టినట్లు
తేడ్డు వుండగా చెయ్యి కాల్చుకున్నట్లు.
త్రాడు చాలదని బావి పూడ్చుకున్నట్లు
తులసి వనంలో గంజాయి మొక్క
తెగించిన వానికి తెడ్డేలింగం.
దంచినమ్మకు బొక్కిందే దక్కుడు
దిన దిన గండం నూరేళ్ళు ఆయుస్సు.
దీపముండగనే ఇల్లు చక్కబెట్టుకోవలె.
దున్నపోతు ఈనిందంటే దూడను కట్టమన్నట్టు
దురాశ దుఃఖానికి చేటు.
దూరపు కొండలు నునుపు
దొంగకు తేలుకుట్టినట్టు
దొంగకు దొంగబుద్ధి, దొరకు దొర బుద్ధి
దొంగ చేతికి తాళం ఇచ్చినట్టు.
దాసుడి తప్పుడు దండంతో సరి.
దీపం పేరు చెబితే చీకటి పోతుందా.
దేవుడి పెళ్ళికి అందరూ పెద్దలే.
నారు పోసినవాడే నీరు పోస్తాడు.
నిండుకుండ తొణకదు.
నిజమాడితే నిష్ఠూరం.
నిప్పుముట్టనిదే చెయ్యి కాలదు.
నిప్పులేనిదే పొగరాదు.
నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు.
నుదుట రాసి నోట పలికించుట.
నోరు మంచిదయితే ఊరు మంచిదే అగును.
పట్టుచీర ఎరువిచ్చి పీట పట్టుకు తిరిగినట్టు.
పాడిందే పాడరా పాచిపళ్ళ దాసరి.
పాలుపోసి పెంచినా పాముకు విషం పోదు.
చావుకూ పెళ్ళికీ ఒకటే మంత్రమన్నట్లు.
చేపపిల్లకు ఈత నేర్పవలెనా.
చేసేవి శివపూజలు చెప్పేవి అబద్ధాలు.
జానెడు ఇంట్లో మూరెడు కర్ర.
జింక కన్నీరు వేటగానికి ముద్దా!
జిల్లేడు చెట్టుకు పారిజాతాలు పూయునా.
జీతం లేకుండా తోడేలు మేకలు కాస్తానన్నదట
పిండి కొద్దీ రొట్టె.
పిచ్చి కుదిరింది తలకి రోకటిచుట్టమన్నట్టు.
పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమా!



www.osmanian.com

పిట్ట కొంచెం కూత ఘనం.
పిడుక్కీ బియ్యానికీ ఒకే మంత్రం.
పిల్ల కాకికేమి తెలుసు ఉండేలు దెబ్బ.
పిల్లికి ఎలుక సాక్ష్యం చెప్పుట.
పిల్లికి చెలగాటం ఎలుకకి ప్రాణ సంకటం.
పుండుమీద కారం జల్లినట్టు.
పులిని చూచి నక్క వాతపెట్టుకొనుట.
పుల్లయ్య వేమవరం వెళ్ళినట్టు
పువ్వు పుట్టగనే పరిమళిస్తుంది.
పూలమ్మిన చోటనే పుల్లలమ్మవలసి రావడం
పూలవాసన నారకు పట్టినట్టు
పెదవి దాటితే పెన్న దాటినట్టు.
పెనంలోంచి పొయ్యిలో పడ్డట్టు
పెరుగుట విరుగుట కొరకే
పేదవాని కోపం పెదవికి చేటు
పేనుకు పెత్తనం ఇస్తే తలంతా తెగ గొరిగిందట!
బతికి ఉంటే బలుసాకు తిని బతకవచ్చు.
బూడిదలో పోసిన పన్నీరు.
బోడితలకు మోకాలుకు ముడి
భక్తిలేని పూజ పత్రిచేటు
మంచమున్నంతవరకు కాళ్ళు చాచుకో!
మంచి వానికి మాటే మందు
మంత్రాలకు చింతకాయలు రాలుతాయా!
మగ్గం చేసిన తప్పు సాలె తీర్చాలి
మనసుంటే మార్గం ఉంటుంది.
మనిషి కాటుకి మందులేదు.
నడమంత్రపు సిరి నరాల మీద పుండు.
నరుని కంట నల్లరాయి పగులును.
నవ్విన నాపచేనే పండుతుంది.
నా చేతి మాత్ర వైకుంఠయాత్ర
నిండిన కడుపు నీతి ఎరుగదు.
నిప్పు ముట్టనిదే చేయి కాలదు.
నెత్తిన నోరుంటే పెత్తనం సాగుతుంది.
నోరు కల్లల పుట్ట పేరు హరిశ్చంద్రుడు.
పంట చేను విడిచి పరిగ ఏరినట్టు
పండాకుని చూచి పసరాకు నవ్వినట్టు.
పండిత పుత్ర పరమ సుంఠ
పంది బలిసినా నందితో సమానమా
పైసలు ఇచ్చి పాపం కొనుక్కొన్నట్టు.
పాలు త్రాగి రొమ్ము గుద్దినట్టు.
ముంజేతి కంకణానికి అద్దం దేనికి?
ముందుకు పోతే నుయ్యి, వెనక్కు పోతే గొయ్యి.
ముక్కు పిండి వసూలు చేయటం.
మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు.
మెరిసేదంతా బంగారం కాదు!
మొక్కై వంగనిది మ్రానై వంగునా!
మొరుగుతున్న కుక్క కరవదు కదా!
మోసేవానికే తెలుసు బరువు.
రాజు కొట్టగా మొగసాలకు మొఱపెట్టుట.
రాయి గుద్దనేల, చేయి నొవ్వనేల
రెక్కాడితే గాని డొక్కాడదు.
రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు
డోలు వచ్చి మద్దెలతో మొరపెట్టినట్టు!
రౌతు కొద్ది గుఱ్ఱం
లంకమేత గోదారీత
లావుమీద ఒంపు తెలియదు
వడ్లగింజలో బియ్యపు గింజ
విరిగేదానికంటే వంగేదే మేలు
వినన్న చెప్పిందే వేదం!
శంఖంలో పోస్తేనే గాని తీర్థం కాదు!
శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు
సముఖాన రాయబారమేల?
సిరిరా మోకాలొడ్డినట్టు.
సొమ్మొకడిది సోకొకడిది
స్థానబలిమి గాని తన బలిమి కాదు.

## అభ్యాస ప్రశ్నలు

1. సూటిగా చెప్పదలచుకున్న విషయ వివరణను అత్యంత సహాయకారి అయిన తెలుగు ప్రక్రియ ( 1 )
   1) గల్పిక 2) సామెత
   3) కథానిక 4) పొడుపుకథ
2. 'సమత' అంటే అర్థం ( 1 )
   1) పోలిక 2) మార్గం 3) ఆదర్శం 4) ధర్మం
3. సంస్కృత భాషలోని ఈ పదం నుండి 'సామెత' పుట్టింది. ( 3 )
   1) నమత 2) గమత 3) సమత 4) ప్రహిత
4. సామెతలను సంస్కృత భాషలో ఏమంటారు? ( 4 )
   1) ప్రమేళిక 2) ప్రహసనం
   3) నాశిక 4) లోకోక్తి
5. కోతికి ------ కాయ ఇచ్చినట్టు ( 2 )
   1) జామ 2) కొబ్బరి 3) దోస 4) దానిమ్మ
6. రాజుల సొమ్ము ------ పాలు ( 3 )
   1) నీళ్ల 2) నేయి 3) రాళ్ళ 4) సేవల



www.osmanian.com

7. చేతులు కాలిన తరువాత ----- పట్టుకున్నట్లు ( 4 )
1) చిగుళ్ళు 2) పూలు 3) నీళ్ళు 4) ఆకులు

8. పిట్టకొంచెం ----- ఘనం ( 2 )
1) బండి 2) కూత 3) తోక 4) ఈక

9. రౌతు కొద్దీ గుర్రం ----- కొద్దీ రెట్ట ( 2 )
1) నీటి 2) వెన్న 3) పిండి 4) గంజి

10. నిజం దేవుడెరుగు ----- పల్లమెరుగు ( 3 )
1) పాలు 2) వాయువు 3) నీరు 4) తేనె

11. కలసి ఉంటే కలదు సుఖం ఇది ఏవాక్యం? ( 2 )
1) జాతీయం 2) సామెత
3) నానుడి 4) పొడుపు కథ

12. పోరు నష్టం --- లాభం ( 4 )
1) పాలు 2) పంట 3) పని 4) పొందు

13. అడుసు తొక్కనేల----- కడుగనేల ( 1 )
1) కాలు 2) కడుపు 3) చేయి 4) ఏదీకాదు

14. అత్తసొమ్ము ----- దానం చేసినట్లు ( 3 )
1) బావ 2) కొడుకు 3) అల్లుడు 4) మామ

15. అంగట్లో అన్నీ ఉన్నా ----- నోట్లో శని. ( 1 )
1) అల్లుడి 2) చెల్లెలి
3) మామ 4) బావమరిది

16. వానరాకడ ----- పోకడ తెలియదు ( 2 )
1) త్యాగం 2) ప్రాణం 3) బండి 4) దానం

17. గోరంత ----- కొండంత వెలుగు ( 2 )
1) ఇల్లు 2) దీపం 3) ప్రమిద 4) స్తంభం

18. గుర్రం ----- దాణా తప్పదు ( 4 )
1) మూగదైనా 2) కుంటదైనా
3) చెవిటిదైనా 4) గుడ్డిదైనా

19. దానుని ----- దండముతో సరి ( 3 )
1) ఒప్పులు 2) రొప్పులు 3) తప్పులు 4) అందము

20. పులి చూచి ------- వాతపెట్టుకున్నట్లు ( 1 )
1) నక్క 2) సింహం 3) కుక్క 4) ఎలుగు

21. మెరిసేదంతా ------ కాదు ( 4 )
1) ఇత్తడి 2) వెండి 3) రాగి 4) బంగారం

22. గుడ్డు వచ్చి ------- ఎక్కిరించినట్లు ( 1 )
1) పిల్లను 2) తల్లిని 3) తండ్రిని 4) తాతను

23. తాతకు ----- నేర్పినట్లు ( 2 )
1) వాంతులు 2) దగ్గులు
3) నడకలు 4) తుమ్ములు

24. ఇంటిలో ---- మోత బయట పల్లకీల మోత ( 1 )
1) ఈగల 2) గబ్బిలాల 3) దోమల 4) దెబ్బల

25. గోరు చుట్టు మీద ------ పోటు ( 4 )
1) బండ 2) కర్ర 3) పలుగు 4) రోకలి

26. పువ్వు పుట్టగానే ------ ( 2 )
1) కుమిలిపోవు 2) పరిమళించు
3) నలిగిపోవు 4) ముకుళించు

27. మంత్రాలకు ------ రాలవు ( 1 )
1) చింతకాయలు 2) దోసకాయలు
3) మిరపకాయలు 4) కాకరకాయలు

28. రొట్టె విరిగి ----- పడ్డట్లు ( 2 )
1) నీటిలో 2) నేతిలో
3) నూనెలో 4) ఆముదంలో

29. కుక్క కాటుకు ----- దెబ్బ ( 1 )
1) చెప్పు 2) కాలు 3) చేయి 4) తల

## జాతీయాలు

1. **ఆరునూరగు :** అసాధ్యమైనదైనా సాధ్యమౌతుందేమో గాని ప్రస్తుత విషయం జరుగదు అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడుతారు.
2. **మూణ్ణాళ్ళ ముచ్చట :** శాశ్వతమను కొన్నది మధ్యలోనే నశించడం. అనగా తాత్కాలికానందం మాత్రమే కలిగిస్తుందన్న సందర్భంలో దీన్ని వాడుతారు.
3. **రసాభాసం :** చక్కగా ఆనందం పొందుచున్న సమయంలో ఆటంకం కలిగిందని చెప్పవలసి వచ్చినప్పుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
4. **ఎవరికి వారే యమునా తీరే :** ఒక పనిని గూర్చి కొంతకాలం కలసివుండి, ఆ పని పూర్తి అయిన తరువాత ఎవరి పాటికి వారు విడిపోయారు అని చెప్పాల్సి వచ్చినప్పుడు ఈ జాతీయాన్ని వాడతారు.
5. **కాలికి బుద్ధిచెప్పు :** సమయం కలసిరానప్పుడు అక్కడ్నుంచి పారిపోయాడని చెప్పవలసి వచ్చినపుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
6. **అందెవేసిన చేయి :** ఒక పనిలో నైపుణ్యాన్ని సాధించి గౌరవాన్ని పొందాడు అని చెప్పాల్సివచ్చినపుడు దీన్ని వాడతారు.
7. **సలాం కొట్టుట :** నమస్కరించుట అనే అర్థంలోను, వీడ్కోలు చెప్పుట అనే అర్థంలోను ఈ జాతీయాన్ని వాడుతారు.
8. **భగీరథ ప్రయత్నం :** భగీరథుని వలె తన ప్రయత్నంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఓర్పుతో, నేర్పుతో వాటిని తొలగించుకొని అనుకున్నది సాధించటం అనే అర్థంలో దీని వాడుతారు.
9. **కంకణం కట్టుకొను :** ఏదైనా ఒక పనిని సాధించడానికి తగిన దీక్ష పూనాడు అని చెప్పవలసి వచ్చినపుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
10. **అయోమయం :** ఏమి చేయాలో తోచనిస్థితిని గూర్చి చెప్పాల్సివచ్చిన సందర్భంలో దీన్ని వాడుతారు.


www.osmanian.com

11. పగటి కలలు : అసంభవమైన వాటిని గూర్చి ఊహిస్తూ కాలక్షేపం చేయడాన్ని గూర్చి చెప్పేటప్పుడు దీన్ని వాడుతారుజ

12. వీధిపాలు చేయు : తానుతినక, ఇతరులకు పెట్టక వృర్థంగా పోగొట్టారని చెప్పవలసివచ్చిన సందర్భంలో దీన్ని వాడుతారు.

13. చేజారిపోవు : ఏదైనా తన చేతిలోనుండి పరిస్థితి మించిపోయిన విషయాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

14. నిమ్మకునీరెత్తినట్లు : ఎన్ని మాట్లాడుతున్నా ఆ మాటలకు తగిన ప్రతిస్పందన లేకుండా అన్నీ విని ఊరుకున్న వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

15. అపురూపం : మిక్కిలి గారాబంగా చూడబడే వస్తువును లేదా వ్యక్తిని గూర్చి తెలియచెప్పే సందర్భంలో దీన్ని వాడుతారు.

16. తలదన్ను : ఒకరిని మించినవారు మరొకరు అని చెప్పవలసి వచ్చిన సందర్భంలో దీని వాడుతారు.

17. పెనవేసుకొను : ఇద్దరు వ్యక్తుల మధ్య లేదా రెండు వస్తువుల మధ్యగల అవినాభావసంబంధాన్ని తెలియజేసేటప్పుడు దీన్ని వాడుతారు.

18. ఆటపట్టించు : వేళాకోళం చేసే సందర్భంలోను, సరదాగా మాట్లాడుకునే సందర్భంలో దీన్ని వాడుతారు.

19. మనసులో ముల్లు : ఎంత దుఃఖించినా పోని బాధను గురించి తెలియజెప్పే సందర్భంలో దీన్ని వాడుతారు.

20. తండోపతండాలు : లెక్కించదానికి వీలులేనంతగా వచ్చిన జనాన్ని గూర్చి తెలియజేయు సందర్భంలో దీని వాడుతారు.

21. తామరతంపర : ఎక్కువ అభివృద్ధి జరుగు అనే అర్థంలో దీన్ని వాడుతారు.

22. తోకతొక్కిన తాచు : తను ఇష్టంలేని విషయం జరిగిందని విన్నప్పుడు గాని, తనకు నష్టం కలిగిందన్న విషయం విన్నప్పుడు గాని ఒక్కసారిగా కోపంలో ఎదుటివారిపై విజృంభించడాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

23. గొడ్డలి పెట్టు : శరవేగంతో అభివృద్ధి దిశగా కొనసాగుతున్న పని ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేసిన సందర్భంలోను, ఆటంకాలు వచ్చిన సందర్భంలోను దీన్ని వాడుతారు.

24. కుంభకోణం : ఒక కార్యక్రమంలో జరిగిన మోసాన్ని, లంచగొండి తనాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

25. ఆపద్ధర్మం : ఏదైనా ఒక చేయరాని పనిని చేయవలసి వచ్చినపుడు తప్పనిసరిగా ఆ పని చేయవలసిన సందర్భాన్ని తెలియజేసేటప్పుడు దీన్ని వాడుతారు.

26. సవతి తల్లిప్రేమ : తీవ్రమైన పక్షపాత బుద్ధిని ప్రదర్శించే సందర్భాన్ని తెలియజేసేటప్పుడు దీన్ని వాడుతారు.

27. దున్నపోతుమీద వానపడు : ఎవరు ఎన్ని చెప్పినా, ఎంత సముదాయించినా, మంకు పట్టు వీడని వాని గురించి చెప్పు సందర్భంలో దీన్ని వాడుతారు.

28. నాలుక కరచుకొను : పొరపాటుగా మాట్లాడి, తరువాత దాన్ని తప్పుగా గ్రహించి పశ్చాత్తాపడుతున్న సందర్భంలో దీన్ని వాడుతారు.

29. విచ్చలవిడి : మితిమీరిన స్వేచ్ఛతో సంచరించే విధానాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

30. దయ్యాలు వేదాలు వల్లెవేయడం : నిత్యం అకృత్యాలు, అన్యాయాలు, హింసలు చేస్తూ బయటకు మంచిమాటలు, ధర్మోపదేశాలు చేసే వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

31. అరాచకత్వం : ఏదైనా ఒక ప్రాంతంలో తీవ్రంగా శాంతిభద్రతలు క్షీణించాయని చెప్పాల్సివచ్చిన సందర్భంలో దీన్ని వాడుతారు.

31. అరాచకత్వం : ఏదైనా ఒక ప్రాంతంలో తీవ్రంగా శాంతిభద్రతలు క్షీణించాయని చెప్పాల్సి వచ్చిన సందర్భంలో దీన్ని వాడుతారు.

32. గుండెను రాయి చేసుకోవడం : భరించలేని బాధ కల్గినపుడు ధైర్యాన్ని పొందిన సందర్భాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

33. కుండబద్దలు కొట్టినట్లు : ఏ విషయాన్ని అయినా మొహమాటం లేకుండా ఉన్నది ఉన్నట్లుగా చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు.

34. సొమ్ము ఒకరిది - సోకు ఒకరిది : కష్టపడి సంపాదించే సంపాదన ఒకరిదై దాన్ని అనుభవించేది మరొకరిదై ఉండే సందర్భాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

35. తలబొప్పికట్టు : ఒక విషయాన్ని ఒక వ్యక్తికి అనేకసార్లు చెప్పాల్సి వచ్చిన సందర్భంలో అతడు పొందే విసుగును తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

36. మసిపూసి మారేదు కాయజేయు : ఒక సందర్భంలో జరిగిన సంఘటనను అవసరాన్ని బట్టి పూర్తిగా మార్పుచేసి చెప్పిన సందర్భంలో దీన్ని వాడుతారు.

37. కాలుమీద కాలేసుకొని కూర్చోడం : ఒకవ్యక్తి నిశ్చింతగా, దర్జాగా జీవితంలో సుఖాలను అనుభవిస్తున్నాడన్న విషయాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

38. గుండెల్లో బాకుదింపు : అనుకోకుండా నష్టం కలిగించే వార్త విన్న సందర్భంలో దీన్ని వాడుతారు.

39. అస్తవ్యస్తం : ఒక విషయం ఉండాల్సిన విధంగా ఉండక పద్ధతి తప్పిందన్న విషయాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

40. చిటపటలాడు : కోపంతో ఉన్నాడని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.



www.osmanian.com

## అభ్యాస ప్రశ్నలు

1. ఎవరూ ప్రవేశించడానికి వీలు కానట్టి ప్రదేశాన్ని గురించి తెలియజేసే సందర్భంలో ప్రయోగించే జాతీయం. ( 1 )
   1) చీమలు దూరని చిట్టడవి 2) గాలిమేడలు
   3) కుందేటి కొమ్ము 4) పగటి కలలు
2. మిక్కిలి అందగత్తె అని చెప్పాల్సిన సందర్భంలో వాడే జాతీయం. ( 1 )
   1) అందాల భరణి 2) ఆరితేరు
   3) ప్రతిభంగం 4) అత్తెరు బత్తెంగా
3. అసాధ్యమైన పనులను గురించి తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 4 )
   1) కుందేటి కొమ్ము 2) వెన్నుపోటు
   3) కాలికి బుద్ధి చెప్పు 4) గాలిమేడలు
4. భయపడి పారిపోయే సందర్భమును తెలియజేయు సందర్భంతో ప్రయోగించే జాతీయం. ( 3 )
   1) తలలో నాలుక 2) కళ్ళు నెత్తికెక్కు
   3) కాలికి బుద్ధి చెప్పు 4) కలలోని వార్త
5. ఒకరి యొక్క నైపుణ్యాన్ని, సమర్థతను గూర్చి తెలియజేయాల్సిన సందర్భంలో వాడే జాతీయం ( 2 )
   1) ప్రతభంగం 2) ఆరితేరు
   3) అందాలభరణి 4) వాతపడు
6. చక్కని రూపం కలది లేదా సౌందర్యవతి అని చెప్పాల్సిన సందర్భంలో వాడే జాతీయం. ( 1 )
   1) బంగారు బొమ్మ 2) అత్తూరు బెత్తంగా
   3) వెన్ను చూపుట 4) గాలిమేడలు
7. మిక్కిలి అణుకువగా ఉండటాన్ని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 2 )
   1) కాలికి బుద్ధి చెప్పు 2) తలలో నాలుక
   3) కలలో వార్త 4) కత్తి మీద సాము
8. ఆదరించిన వానికే ద్రోహం చేశాడని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 3 )
   1) మాపస్థ మండూకం 2) కాలికి బుద్ధి చెప్పు
   3) వెన్నుపోటు పొడుచు 4) గాలి మేడలు
9. అన్ని విధాలుగా అపాయకరమైందని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 1 )
   1) కత్తిమీద సాము 2) కంకణం కట్టుకొను
   3) కుందేటి కొమ్ము 4) గాలిమేడలు
10. మిక్కిలి పొగరుబోతుతనాన్ని తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం. ( 2 )
   1) వేలెత్తి చూపు 2) కళ్ళునెత్తికెక్కు
   3) కాలికి బుద్ధి చెప్పు 4) కుందేటి కొమ్ము
11. బాహ్య ప్రపంచం తెలియని వానిని గూర్చి తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం. ( 3 )
   1) గాలిమేడలు 2) కళ్ళు నెత్తికెక్కు
   3) కూపస్థ మండూకం 4) కాలికి బుద్ధిచెప్పు
12. అతిశయించు లేదా మించిపోవు అనే విషయాన్ని తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం. ( 2 )
   1) అయోమయం 2) తలదన్ను
   3) చేజారిపోవు 4) భగీరథ ప్రయత్నం
13. ఎవరి దారివారిదే, ఎవరి ఆలోచన వారిదే అనే సందర్భంలో ఉపయోగించే జాతీయం. ( 2 )
   1) ఆపద్ధర్మం 2) ఎవరికి వాడే యమునా తీరే
   3) చేజారిపోవు 4) భగీరథ ప్రయత్నం
14. తాత్కాలికానందం లేదా తక్కువ కాలపు ఆనందం అని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం. ( 2 )
   1) సలాం కొట్టు 2) మూణ్ణాళ్ళ ముచ్చట
   3) లక్షోపలక్షలు 4) ఆరునూరైనా
15. విలువైన దాన్ని నిరుపయోగం చేసిన సందర్భంలో ఉపయోగించే జాతీయం. ( 3 )
   1) ఆపాదమస్తకం 2) తామరతంపర
   3) వీధిపాలుచేయు 4) ఆకాశకుసుమం
16. ఏదైనా ఒక సన్నివేశం ఉచితంగా లేక గందరగోళంగా ఉన్నదని తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం. ( 1 )
   1) రసాభాసం 2) సలాంకొట్టు
   3) ఆపద్ధర్మం 4) అయోమయం
17. లెక్కలేనన్ని అని చెప్పాల్సి వచ్చిన సందర్భంలో ప్రయోగించే జాతీయం ( 3 )
   1) సలాంకొట్టు 2) తామరతంపర
   3) లక్షోపలక్షలు 4) అట్టుడికినట్లు
18. ఒకరిని గురించి ఆక్షేపించడాన్ని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం. ( 3 )
   1) అయోమయం 2) ఆటపట్టు
   3) వేలెత్తిచూపు 4) పొగబెట్టు
19. దీక్ష వహించు లేదా ప్రతినబూను అనే అర్థాన్ని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 4 )
   1) కుందేటి కొమ్ము 2) పాలుతాగు
   3) ప్రియభాషలు 4) కంకణం కట్టుకొను
20. నివాసమైనది, లేదా నివాస స్థలమైనది అనే అర్థంలో ఉపయోగించే జాతీయం. ( 1 )
   1) ఆటపట్టు 2) ఆకాశకుసుమం
   3) తలదన్ను 4) ఉడుంపట్టు
21. స్వేచ్ఛగా సంచరించు అనే అర్థం తెలియజేయు సందర్భంలో వచ్చే జాతీయం. ( 4 )
   1) ప్రాధేయపడు 2) అడ్డదారిపట్టు
   3) పొంగిపొర్లు 4) విచ్చలవిడి



www.osmanian.com

22. వినటానికి మిక్కిలి ఇంపైన మాటలు అనే అర్థంలో ఉపయోగించే జాతీయం. ( 3 )
1) పుంఖానుపుంఖాలు 2) ప్రధేయపడు
3) ప్రియభాషలు 4) వలలువెయ్యడం

23. ఏదైనా ఒక పనిలో అవినీతి, అక్రమాలు జరగాలని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం. ( 1 )
1) కుంభకోణం 2) అవిరామం
3) విచ్చలవిడి 4) గొడ్డలిపెట్టు

24. నిరంతరం చదివే వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం. ( 2 )
1) అవిరామం 2) పుస్తకాల పురుగు
3) ఆటపట్టు 4) అరణ్యరోదన

25. ఏది ఏమైనా పట్టించుకోకుండా ఉండే నిశ్చల మనోభావాన్ని గురించి తెలియజేయు సందర్భంలో జాతీయం. ( 1 )
1) నిమ్మక నీరెత్తినట్లు 2) కుందేటికొమ్ము
3) వెన్నుపోటు పొడుచు 4) కత్తిమీదసాము

26. ఏదైనా ఒక పనిని విశ్రాంతి లేకుండా చేస్తున్న సందర్భాన్ని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం. ( 2 )
1) గొడ్డలి పెట్టు 2) అవిరామం
3) ప్రాదేయపడు 4) ఒరవడిదిద్దు

27. ఎదుటివారిని ఆకర్షించి లోబరచుకోవడానికి చేసే ప్రయత్నాన్ని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 2 )
1) తండోపతండాలు 2) వలలు వెయ్యడం
3) అవిరామం 4) గొడ్డలిపెట్టు

28. కార్యక్రమం ఆరంభంలోనే ఆటంకం కలిగిందనే విషయాన్ని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 4 )
1) వ్రతభంగం 2) కార్యదీక్ష
3) ఆరితేరు 4) ఆదిలోనే హంసపాదు

29. తీవ్రంగా శ్రమించి సాధించాడని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం. ( 2 )
1) కలలో వార్త 2) భగీరథ ప్రయత్న
3) తలలో నాలుక 4) ఎవరికి వారే యమునాతీరే

30. చేసిన ప్రయత్నమంతా వ్యర్థమైందని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం. ( 4 )
1) వెన్నుపోటు పొడుచు 2) కుందేటి కొమ్ము
3) కంకణం కట్టుకొను 4) బూడిదలో పోసిన పన్నీరు

## చంధస్సు

పద్యములను రచించుటకు తోడ్పడు శాస్త్రమును చంధస్సు అంటారు.

**యతి :** ప్రతి పాదము యొక్క మొదటి అక్షరమునకు యతి అందురు.

**ప్రాసనియమము :** మొదటి పాదమున రెండవ అక్షరముగా ఏ అక్షరముండునో అదే అక్షరము మిగిలిన మూడు పాదములందును రెండవ అక్షరముగా నుండుటను ప్రాసనియమము అందురు.

**గీతపద్యములు :** ఆటవెలది, తేటగీతి, పద్యములను గీత పద్యము అందురు.

**గురువు:** రెండు మాత్రల కాలంలో ఉచ్చరించబడు అక్షరములను గురువులు అని అందురు. దీనిని "U" సంకేతంతో సూచింతురు.

**లఘువు:** ఏక మాత్రకాలంలో ఉచ్చరించబడేవి.

### రెండక్షర గణముల పట్టిక

| గణము | గుర్తు | ఉదా |
|---|---|---|
| హ గణము | UI | గంగ |
| వ గణము | IU | రమా |
| ల లగణము | II | సిరి |
| గ గణము | UU | రామా |

### మూడక్షర గణముల పట్టిక

| గణము | గుర్తు | ఉదా |
|---|---|---|
| మ గణము | UUU | పంచాంగం |
| ర గణము | UIU | సుందరం |
| త లగణము | UUI | దేశాలు |
| భ గణము | UII | రైతులు |
| జ గణము | IUI | మురారి |
| స గణము | IIU | చలనం |
| న లగణము | III | తెలుగు |
| య గణము | IUU | వినోదం |

### నాల్గక్షర గణముల పట్టిక

| గణము | గుర్తు | ఉదా |
|---|---|---|
| నగ గణము | IIIU | కలవరం |
| నల గణము | IIII | పలువురు |
| సల గణము | IIUI | పతిచోట |

గణములోని జాతుల ననుసరించి మూడు రకములు. సూర్య, ఇంద్ర, చంద్రగణములు.

### సూర్యగణముల పట్టిక

| గణము | గుర్తు | ఉదా |
|---|---|---|
| హ గణము | UI | రామ |
| న లగణము | III | పదము |

### ఇంద్రగణముల పట్టిక

| గణము | గుర్తు | ఉదా |
|---|---|---|
| నల గణము | IIII | అహిపతి |
| నగ గణము | IIIU | ఖగపతీ |



www.osmanian.com

| | | |
|---|---|---|
| స,జ జగణము | IIUI | జలజాప్త |
| భ గణము | UII | కేశవ |
| ర గణము | UIU | శ్రీహరీ |
| త గణము | UUI | గోవింద |

**వృత్త పద్యముల పట్టిక**

| పేరు | గణములు | యతిస్థానం | మొత్తం అక్షరాలు |
|---|---|---|---|
| ఉత్పలమాల | భ,ర,న,భ,భ,ర,వ | 10 | 20 |
| చంపకమాల | న,జ,భ,జ,జ,జ,ర | 11 | 21 |
| శార్దూలం | మ,స,జ,స,త,త,గ | 13 | 19 |
| మత్తేభము | స,భ,ర,న,మ,య,వ | 14 | 20 |

**1) ఉత్పలమాల :**

1) ఉత్పలమాలకు నాలుగు పాదములు వుండును.
2) ప్రతి పాదమునకు భ,ర,న,భ,భ,ర,వ అను గణములు వరుసగా ఉండును.
3) యతి స్థానము పదవ అక్షరము.
4) ప్రాసనియమము కలదు.

**2) చంపకమాల :**

1) చంపకమాలకు నాలుగు పాదములు వుండును.
2) ప్రతి పాదమునకు న,జ,భ,జ,జ,జ,ర అను గణములు వరుసగా ఉండును.
3) యతి స్థానము పదకొండవ అక్షరము.
4) ప్రాసనియమము కలదు.

**3) శార్దూలం :**

1) శార్దూలముకు నాలుగు పాదములు వుండును.
2) ప్రతి పాదమునకు మ,స,జ,స,త,త,గ అను గణములు వరుసగా ఉండును.
3) యతి స్థానము పదమూడవ అక్షరము.
4) ప్రాసనియమము కలదు.

**4) మత్తేభము :**

1) మత్తేభముకు నాలుగు పాదములు వుండును.
2) ప్రతి పాదమునకు స,భ,ర,న,మ,య,వ అను గుణములు వరుసగా ఉండును.
3) యతి స్థానము పదనాలుగవ అక్షరము.
4) ప్రాసనియమము కలదు.

**కందము :**

1) దీనిలో నాలుగు పాదములు వుండును.
2) ఇందులో గగ,భ,జ,స,నల గణములు ఉండును.
3) ప్రాసనియమము లేదు.
4) 2,4, పాదముల చివర గురువు వుండవలేను.
5) బేసి గణములందు జ గణముల వుండరాదు.

**తేటగీతి :**

1) దీనిలో సామాన్యముగా నాలుగు పాదములు వుండును.
2) ప్రతి పాదమునందు మొదట ఒక సూర్య గణము తరువాత రెండు ఇంద్ర గణములు మరల రెండు సూర్య గణములు వుండును.
3) ప్రాసనియమము లేదు.
4) పాదములోని మొదటి అక్షరమునకు నాలుగవ గణములోని మొదటి అక్షరమునకు యతిమైత్రి పాటించవలెను.

**ఆటవెలది :**

1) సామాన్యముగా నాలుగు పాదములు వుండును.
2) ప్రతి పద్య పాదమునందు 1,3 పాదములయందు 3 సూర్య గణములు పిదప రెండు ఇంద్ర గణములు 2,4, పాదముల చివర ఐదు సూర్యగణములు వుండును.
3) పాదములోని మొదటి అక్షరమునకు నాలుగవ గణములోని మొదటి అక్షరమునకు యతిమైత్రి ఉన్నది.

**సీసము :**

1) దీని యందు నాలుగు పాదములు వుండును.
2) ప్రతి పాదమునందు ఆరు ఇంద్ర గణములు రెండు సూర్య గణములు వుండును.
3) ఒకటి, మూడు, గణముల మొదటి అక్షరములకు, ఐదు, ఏడు గణముల మొదటి యతి మైత్రి పాటించవలెను.
4) ప్రాసనియమము లేదు.
5) నాలుగు పాదముల తరువాత ఆటవెలదికాని తేటగీతిగాని వుండును.

**ద్విపద :**

1) ద్విపదకు రెండు పాదములు వుండును.
2) ప్రతి పాదమునకు మొదట మూడు ఇంద్ర గణములు ఒక సూర్య గణము వుండును.
3) మూడవ గణము మొదటి అక్షరము యతి స్థానము.
4) ప్రాస నియమము కలదు.

## అభ్యాస ప్రశ్నలు

**1.** పద్య లక్షణాలను వివరించే శాస్త్రం ( 2 )
1) ధ్వని శాస్త్రం 2) ఛందో శాస్త్రం
3) వ్యాకరణ శాస్త్రం 4) అలంకరణ శాస్త్రం

**2.** అక్షర సముదాయాన్ని ఏమంటారు? ( 1 )
1) కావ్యం 2) యతి
3) గణం 4) ప్రాస

**3.** ఏకమాత్రా కాలికం ( 4 )
1) ప్రాస 2) గురువు
3) యతి 4) లఘువు



www.osmanian.com

4. క్రింది వానిలో గురువులు ( 4 )
1) రం, రః 2) మై, దుః
3) కూ, కౌ 4) పైవన్నీ

5. సమగణములు లేక ప్రధాన గణములు మొత్తం ( 3 )
1) 6 2) 9 3) 8 4) 10

6. పద్యంలోని ప్రతిపాదంలోని మొదటి అక్షరం ( 2 )
1) గణం 2) యతి 3) విరది 4) ప్రాస

7. సుమతీపద్యాలు దేనికి ఉదాహరణ ( 3 )
1) మత్తేభం 2) ఆటవెలది
3) కందం 4) చంపకమాల

8. ఆటవెలది పద్యాలు దేనికి ఉదాహరణ ( 2 )
1) కుమార 2) వేమన 3) సుమతి 4) దాశరథి

9. పూర్ణాను స్వారంతో కూడిన వర్ణములు ( 1 )
1) గురువులు 2) లఘువులు
3) హ్రస్వము 4) ఏదీకాదు

10. ద్విత్వ సంయుక్తాక్షరములు ( 2 )
1) గురువులు 2) లఘువులు
3) దీర్ఘములు 4) అన్నీకూడా

11. ద్విత్వ సంయుక్తాక్షరములకు ముందున్న అక్షరములు ( 2 )
1) లఘువులు 2) గురువులు
3) హ్రస్వములు 4) ఏదీకాదు

12. ఎద్రుచు, పద్రుచు, విద్రుచులలోని 'ద్రు'కు ముందున్న అక్షరములు ( 3 )
1) గురువులు 2) దీర్ఘములు
3) లఘువులు 4) ఏవీకావు

13. 'గల' మునకు మరోపేరు ( 2 )
1) 'వ' గణము 2) 'హ' గణము
3) 'స' గణము 4) లగము

14. 'లగ' మునకు మరోపేరు ( 3 )
1) 'ల' గణము 2) 'హ' గణము
3) 'వ' గణము 4) ఏదీకాదు

15. మూడక్షర గణములకు మరోపేరు ( 3 )
1) మాత్రా గణములు 2) శూన్య గణములు
3) విసర్గ గణములు 4) ఏవీకావు

16. సూర్యగణములకే మరో పేరు ( 2 )
1) దుర్గణము 2) 'ఇన' గణము
3) 'హవ' గణము 4) 'జవ' గణము

17. సూర్యగణములు ఎన్ని ? ( 2 )
1) 2 2) 3 3) 4 4) 5

18. ఇంద్రగణములు ఎన్ని ? ( 4 )
1) 3 2) 4 3) 5 4) 6

19. చంద్రగణములు ఎన్ని ? ( 3 )
1) 6 2) 8 3) 14 4) 2

20. 'వళి' అంటే ? ( 1 )
1) యతి 2) ప్రాస 3) ధర్మము 4) పద్యము

21. విసర్గ గణాలతో యతిప్రాసలు కలిగినవి ( 2 )
1) జాతులు 2) వృత్తాలు
3) ఉపజాతులు 4) ఏవీకావు

22. చతుర్మాత్రాగణాలతో కూడి యతిప్రాసలు కలిగినవి ( 1 )
1) జాతులు 2) ఉపజాతులు
3) వృత్తాలు 4) ఏవీకావు

23. ఉత్పలమాలలో గల గణములు ( 3 )
1) సభరనమయవ 2) నజభజజజర
3) భరనభభరవ 4) మసజసతతగ

24. ఉత్పలమాలలో యతిస్థానం. ( 3 )
1) 8 2) 9 3) 10 4) 11

25. చంపకమాలలో గల గణములు ( 2 )
1) సభరనమయవ 2) నజభజజజర
3) భరనభభరవ 4) మసజసతతగ

26. చంపకమాలలో యతిస్థానం ( 4 )
1) 8 2) 9 3) 10 4) 11

27. శార్దూలములో గల గణములు ( 2 )
1) సభరనమయవ 2) మసజసతతగ
3) భరనభభరవ 4) నజభజజజర

28. శార్దూలములో యతిస్థానం ( 3 )
1) 19 2) 10 3) 13 4) 20

29. మత్తేభములో గల గణములు ( 1 )
1) సభరనమయవ 2) మసజసతతగ
3) భరనభభరవ 4) నజభజజజర

30. మత్తేభములో యతిస్థానం ( 3 )
1) 20 2) 12 3) 14 4) 19

31. మత్తకోకిలలో గణములు ( 1 )
1) రసజజభర 2) ననననననగ
3) రరరరరరరగ 4) రభజజనర

32. మత్తకోకిలలో గల యతిస్థానం ( 4 )
1) 8 2) 9 3) 10 4) 11

33. తరళములో గల గణములు ( 2 )
1) తతతతతతతగ 2) ననననననగ
3) రరరరరరరగ 4) మమమమమమమగ

34. తరళ వృత్తములో యతిస్థానము ( 3 )
1) 7 2) 11 3) 13 4) 15

35. పంచచామరములో గల గణములు ( 1 )
1) జరజరజగ 2) జతజతజగ
3) జనజనజనగ 4) జయజయజయగ



www.osmanian.com

36. పంచచామరంలో గల యతిస్థానం ( 2 )
1) 8 2) 10 3) 12 4) 14

37. మాలినీ వృత్తములో గల గణములు ( 2 )
1) మయయయన 2) ననమయయ
3) యయనమమ 4) మమయనన

38. మాలినీ వృత్తములో గల యతిస్థానము ( 4 )
1) 4 2) 5 3) 7 4) 9

39. మానినీ వృత్తములో గల గణములు ( 1 )
1) భభభభభభభగ 2) నమనమనమవ
3) యమయమయయహ 4) ఏదీకాదు

40. మానినీ వృత్తములోని ప్రతిపాదములో ఎన్ని యతిస్థానములు ఉంటాయి ? ( 3 )
1) 1 2) 2 3) 3 4) 4

41. మానినీ వృత్తములోని యతిస్థానములు ( 3 )
1) 7, 9, 15వ అక్షరాలు 2) 7, 9, 11వ అక్షరాలు
3) 7, 13, 19వ అక్షరాలు 4) 7, 13, 15వ అక్షరాలు

42. కవిరాజవిరాజితములో గల గణములు ( 2 )
1) నభభభభభవ 2) నజజజజజజవ
3) నజజజజజజగ 4) వభభభభభభగ

43. కవిరాజవిరాజితంలో ప్రతిపాదంలో ఎన్ని యతులుంటాయి?
1) 1 2) 3 3) 5 4) 7 ( 3 )

44. కవిరాజవిరాజితంలోని యతిస్థానాలు ( 3 )
1) 6,8,12వ అక్షరాలు 2) 8,10,12వ అక్షరాలు
3) 8,14,20వ అక్షరాలు 4) 8,16,20వ అక్షరాలు

45. స్రగ్ధర వృత్తంలోని గణములేవి ( 1 )
1) మరభనయయయ 2) నరభమయమయ
3) మరభభనయమ 4) మరభనయమగ

46. స్రగ్ధర వృత్తంలో ప్రతిపాదంలో ఎన్ని యతులుంటాయి ?
1) 3 2) 4 3) 1 4) 2 ( 4 )

47. స్రగ్ధర వృత్తంలోని యతిస్థానంలు ( 1 )
1) 8, 15వ అక్షరాలు 2) 8, 13వ అక్షరాలు
3) 7, 13వ అక్షరాలు 4) 11, 15వ అక్షరాలు

48. మహాస్రగ్ధర వృత్తంలోని గణము ( 2 )
1) సతతమసరరగ 2) సతతనసరరగ
3) సతతనసరరవ 4) సతతమసరరవ

49. మహాస్రగ్ధరలో ప్రతిపాదంలో గల యతులు ఎన్ని ? ( 4 )
1) 5 2) 3 3) 4 4) 2

50. మహాస్రగ్ధర వృత్తంలోని యతిస్థానము ( 2 )
1) 9, 15వ అక్షరాలు 2) 9, 16వ అక్షరాలు
3) 13, 16వ అక్షరాలు 4) 10, 14వ అక్షరాలు

51. స్రగ్విణీ వృత్తములో గణములు ( 3 )
1) రరమర 2) రమరమ
3) రరరర 4) రరరమ

52. స్రగ్విణీ వృత్తములో యతిస్థానం ఎన్నవ అక్షరం ? ( 2 )
1) 5 2) 7 3) 9 4) 6

53. తోటక వృత్తములో గణములు ఏవి ? ( 3 )
1) ససససహ 2) ససససగ
3) సససస 4) సససహ

54. తోటక వృత్తములోని యతిస్థానము ఎన్నవ అక్షరం? ( 4 )
1) 6 2) 7 3) 8 4) 9

55. స్వాగత వృత్తములోని గణములు ( 3 )
1) రరసభగగ 2) రసభభగగ
3) రసభగగ 4) రసమభగగ

56. స్వాగత వృత్తములోని యతిస్థానం ఎన్నవ అక్షరం ? ( 2 )
1) 3 2) 7 3) 5 4) 6

57. లయ గ్రాహి వృత్తంలోని గణములు ( 1 )
1) సతతససరర 2) సతనమసరరగ
3) సతతమసరరవ 4) సతతససరరగ

58. లయగ్రాహిలోని ప్రతిపాదంలో ఎన్ని యతులుంటాయి?
1) 4 2) 6 3) 3 4) 2 ( 3 )

59. లయగ్రాహిలోని యతిస్థానం గల అక్షరాలు ( 2 )
1) 9,15,21 2) 9,18,27
3) 9,18,21 4) 9,11,13

60. దండకంలో ఎన్ని పాదాలుంటాయి ? ( 4 )
1) 2 2) 3 3) 4 4) 1

61. దండంలోని గణములు ( 1 )
1) "ససహ + త + ................ + త + గ"
2) "సమహ + త + ................ + త + గ"
3) "ననహ + త + ................ + త + గ"
2) "సమహ + త + ................ + త + వ"

62. కందపద్యములో 1, 3 పాదములలో ఎన్ని గణములుంటాయి?
1) 5 2) 3 3) 7 4) 9 ( 2 )

63. కందపద్యములో 2, 4 పాదములలో ఎన్ని గణములుంటాయి?
1) 3 2) 7 3) 6 4) 5 ( 4 )

64. కందపద్యములో వాడబడు గణములు ( 3 )
1) నలనగసలభరత 2) మమతసరవ
3) గగభజసనల 4) మసజసతతగ

65. కందపద్యంలో బేసి గణములో ఉండరాని గణం ( 3 )
1) భ 2) స 3) జ 4) నల

66. కందపద్యంలో 'నల' గాని, 'జ' గణంగాని ఎన్నవ గణంగా తప్పకుండా రావాలి ? ( 3 )
1) 4 2) 5 3) 6 4) 7

67. కందపద్యంలో 2, 4 పాదములలో ఏ గణములోని అక్షరము యతిగా వచ్చును ? ( 2 )
1) 4 2) 3 3) 6 4) 7



www.osmanian.com

68. కందపద్య 2, 4 పాదాల చివర అక్షరం ఏమై ఉండాలి?
1) లఘువు 2) గురువు ( 2 )
3) లఘువు/గురువు 4) ఏదీకాదు

69. ద్విపదలోని గణములు ఈ క్రమంలో ఉండును ( 3 )
1) 3 ఇంద్ర + 2 సూర్య 2) 2 ఇంద్ర + 3 సూర్య
3) 3 ఇంద్ర + 1 సూర్య 4) 1 ఇంద్ర + 3 సూర్య

70. ద్విపదలో యతిస్థానం ఎక్కడ ఉండును ? ( 2 )
1) 2వ గణం తొలి అక్షరం 2) 3వ గణం తొలి అక్షరం
3) 4వ గణం తొలి అక్షరం 4) 5వ గణం తొలి అక్షరం

71. తేటగీతిలో గణములు ఈ క్రమములో ఉండును ( 4 )
1) 1 సూర్య + 3 ఇంద్ర + 1 సూర్య
2) 2 సూర్య + 2 ఇంద్ర + 1 సూర్య
3) 1 సూర్య + 1 ఇంద్ర + 3 సూర్య
4) 1 సూర్య + 2 ఇంద్ర + 2 సూర్య

72. తేటగీతిలో ఎన్నవ అక్షర యతిస్థానం ? ( 3 )
1) 2వ గణం తొలి అక్షరం 2) 3వ గణం తొలి అక్షరం
3) 4వ గణం తొలి అక్షరం 4) 5వ గణం తొలి అక్షరం

73. ఆటవెలదిలో 1, 3 పాదములలో గణములు ( 1 )
1) 3 సూర్య + 2 ఇంద్ర 2) 2 సూర్య + 3 ఇంద్ర
3) 2 సూర్య + 2 ఇంద్ర 4) 2 ఇంద్ర + 2 సూర్య

74. ఆటవెలదిలో 2, 4 పాదములలో గణములు ( 3 )
1) 5 ఇంద్ర గణములు 2) 5 విసర్గ గణములు
3) 5 సూర్య గణములు 4) 5 లఘువులు

75. ఆటవెలదిలో యతిస్థానం ( 2 )
1) 3వ గణము తొలి అక్షరము
2) 4వ గణము తొలి అక్షరము
3) 5వ గణము తొలి అక్షరము
4) పైవేవీ కావు

76. సీసంలో ప్రతి పెద్ద పాదములో గణముల క్రమము ( 4 )
1) 2 సూర్య + 6 ఇంద్ర 2) 6 సూర్య + 2 ఇంద్ర
3) 2 సూర్య + 2 ఇంద్ర 4) 6 ఇంద్ర + 2 సూర్య

77. సీసంలో 2,4,6,8 చరణములలో ఉండు గణములు ( 3 )
1) 4 ఇంద్ర 2) 4 సూర్య
3) 2 ఇంద్ర + 2 సూర్య 4) 2 సూర్య + 2 ఇంద్ర

78. సీసంలో 1,3,5,7 చరణములలో ఉండు గణములు ( 1 )
1) 4 ఇంద్ర 2) 4 సూర్య
3) 2 ఇంద్ర + 2 సూర్య 4) 2 సూర్య + 2 ఇంద్ర

79. సీసపద్యం తర్వాత వచ్చు పద్యము ( 1 )
1) ఆటవెలది / తేటగీతి 2) ఆటవెలది / కందం
3) తేటగీతి / కందం 4) ఏదీకాదు

80. బేసి గణములు ప్రథమాక్షరాలకు యతి చెల్లిన పద్యం ( 4 )
1) ద్విపద 2) కందము
3) ఆటవెలది 4) సీసం

# అలంకారాలు

కావ్యానికి సొగసును కలిగించేవి అలంకారాలు. ఇవి రెండు రకాలు : 1) శబ్దాలంకారాలు. 2) అర్థాలంకారాలు.

శబ్దం ప్రధానంగా కవితకు అందం కలిగించేవి శబ్దాలంకారాలు. అర్థం ప్రధానంగా కవితకు అందం కలిగించేవి అర్థాలంకారాలు.

## శబ్దాలంకారాలు

**అనుప్రాసాలంకారం :**

ఒకటి కాని అంతకంటే ఎక్కువ వర్ణాలు కాని, ఒకటి కంటే ఎక్కువసార్లు ఆవృత్తమయితే అనుప్రాసాలంకారం. ఒక ధ్వని అనేక సార్లు రావడం వల్ల వినడానికి ఇంపుగా ఉంటుంది.

అనుప్రాసాలంకారంలో వృత్త్యనుప్రాసమనీ, లాటానుప్రాసమనీ భేదాలున్నాయి.

1) **వృత్త్యనుప్రాసం :** ఒకటి గాని అంతకంటె ఎక్కువగాని హల్లులు పలుమార్లు వచ్చునట్లు చెబితే వృత్త్యనుప్రాసమనబడుతుంది.
ఉదా : వీరు పొమ్మను వారు గారు పొగబెట్టు వారు.

2) **ఛేకానుప్రాసం :** అర్థభేదంతో కూడిన హల్లుల జంట వెంటవెంటనే వస్తే ఛేకానుప్రాసమనబడుతుంది.
ఉదా : అనాథ నాథ నంద నందన నీకు వందనం.

3) **లాటానుప్రాసం :** అర్థంలో భేదం లేకపోయినా, తాత్పర్యంలో భేదం ఉండేటట్లు, ఒక పదం రెండుసార్లు ప్రయోగింపబడితే లాటానుప్రాసం అనబడుతుంది.
ఉదా : కమలాక్షు నర్చించు కరములు కరములు.

4) **యమకం :** అచ్చులలో హల్లులలో మార్పులేనట్టి అక్షరాల సమూహం అర్థభేదంతో మళ్ళీ ప్రయోగించినట్లయితే 'యమకం' అనబడుతుంది.
ఉదా : పురము నందు నంతిపురము నందు.

5) **ముక్తపదగ్రస్తం :** విడిచిపెట్టబడ్డ పదభాగాలను వ్యవధానం లేకుండా వెంటనే గ్రహించి చెబితే 'ముక్తపదగ్రస్తం' అనబడుతుంది.
ఉదా : సుదతీ నూతన మదనా !
మదనా గ తురంగ పూర్ణమణిమయ సదనా.
సదనామయ గజరదనా...

6) **అంత్యానుప్రాసం :** పదాల చివరగానీ, పాదాల చివరగానీ, వాక్యాల చివరగానీ ప్రాస వచ్చేటట్లు చెబితే 'అంత్యానుప్రాసం' అంటారు.
ఉదా : అశోకవనమున సీత
విలపించెను శోకము చేత.



www.osmanian.com

## అర్థాలంకారాలు

1) ఉపమాలంకారం : ఉపమేయానికి ఉపమానంతో చక్కని పోలిక వర్ణింపబడిన యెడల 'ఉపమాలంకారం' అనబడుతుంది.

ఉదా : ఓ కృష్ణా ! నీ కీర్తి హంసలాగా ఆకాశగంగలో మునుగుతూ ఉంది.

గమనిక : 'ఉపమేయం' అంటే ఏ వస్తువును పోలుస్తున్నామో అది.

'ఉపమానం' అంటే దేనితో పోలుస్తామో అది.

'సమాన ధర్మం' అంటే పోలిక చెప్పటానికి వీలుగా రెండు వస్తువులలో ఉన్న సమాన గుణం.

'ఉపమా వాచకం' అంటే పోలికను తెలిపే పదం.

2) రూపకాలంకారం :

i) ఉపమానానికి ఉపమేయానికి భేదం లేనట్లు వర్ణించి చెబితే రూపకాలంకారం అంటారు. (లేదా)

ii) ఉపమేయమునందు ఉపమాన ధర్మాన్ని ఆరోపించి చెబితే రూపకాలంకారం అంటారు.

ఉదా : 1) లతాలలనలు రాజుపై కుసుమాక్షతలు చల్లారు.

3) ఉత్ప్రేక్షాలంకారం : ఉపమానానికి ఉన్న ధర్మాలు ఉపమేయంలో ఉండటంచేత, ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించి చెబితే 'ఉత్ప్రేక్షాలంకారం' అంటారు.

ఉదా : ఈ వెన్నెల పాలవెల్లియో అన్నట్లుంది.

4) అర్థాంతరన్యాసాలంకారం : సామాన్యాన్ని విశేషంచేత గానీ, విశేషాన్ని సామాన్యంచేత గానీ సమర్థించి చెబితే 'అర్థాంతరన్యాసాలంకారం' అంటారు.

ఉదా : ఆంజనేయుడు సముద్రాన్ని దాటి లంకను చేరాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా !

వివరణ : పై ఉదాహరణలో మొదటి వాక్యం విశేషం. రెండో వాక్యం సామాన్యం. అందు విశేషం సామాన్యం చేత సమర్థింపబడింది. కాబట్టి 'అర్థాంతరన్యాసం'.

5) శ్లేషాలంకారం : అనేకమైన అర్థాలుగల శబ్దాలను ఉపయోగించి చెబితే 'శ్లేష' అనబడుతుంది.

ఉదా : రాజు కువలయానందకరుడు.

వివరణ : రాజు = ప్రభువు, చంద్రుడు;

ప్రభువు భూమికి ఆనందాన్ని కలిగిస్తాడు.

6) దృష్టాంతాలంకారం : ఉపమాన ఉపమేయ వాక్యాలయొక్క వేరు వేరు ధర్మాలను బింబ ప్రతిబింబ భావంతో వర్ణించి చెబితే 'దృష్టాంతాలంకారం' అనబడుతుంది.

ఉదా : రాజా ! నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు.

7) అతిశయోక్తి : ఒక వస్తువును గురించిగానీ, సందర్భాన్ని గురించి గానీ ఉన్నదానికంటె ఎక్కువ చేసి చెబితే 'అతిశయోక్తి' అంటారు.

ఉదా : మా నగరంలోని మేడలు చుక్కలను తాకుతున్నాయి.

8) స్వభావోక్తి : జాతి గుణ క్రియాదులలో ఉన్న స్వభావాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించి చెబితే 'స్వభావోక్తి' అంటారు.

ఉదా : ఆ ఉద్యానవనంలోని లేళ్ళు చెవులు రిక్కించి, చంచల నేత్రాలతో అటూ ఇటూ గంతులు వేస్తున్నాయి.

9) అనన్వయాలంకారం : ఒకే వస్తువు ఉపమానమూ ఉపమేయమూ అయితే దాన్ని అనన్వయాలంకారం అంటారు.

ఉదా : చంద్రుడు చంద్రునివలె కాంతిమంతుడు.

10) ప్రతీపాలంకారం : ఉపమానంగా ప్రసిద్ధమైన దాన్ని ఉపమేయంగా చెబితే ప్రతీపాలంకారం అంటారు.

ఉదా : పద్మాలు నీ కళ్ళతో సమానమైనవి.

## అభ్యాస ప్రశ్నలు

1. పద్య, గద్యాంశమైన కావ్యాలను అందమైన భావనలతో అలంకరించేది ( 2 )
   1) గణాలు 2) అలంకారాలు
   3) యతులు 4) ప్రాసలు
2. శబ్దాలంకారాలు మొత్తం ( 3 )
   1) 8 2) 4 3) 6 4) 10
3. "ఊహ" ప్రధానంగా గల అలంకారం ? ( 1 )
   1) ఉత్ప్రేక్ష 2) అతిశయోక్తి
   3) ఉపమ 4) అనన్వయ
4. క్రింది వానిలో ఉపమాన వాచకం. ( 4 )
   1) వలె 2) భంగి 3) పోలె 4) పైవన్నీ
5. 'ఇందు వదన కుంద రదన మంద గమన మధుర వచన -' ఈ గేయంలోని అలంకారం ( 2 )
   1) ఛేకానుప్రాస 2) వృత్త్యనుప్రాస
   3) లాటానుప్రాస 4) ముక్తపదగ్రస్తం
6. 'లక్ష భక్షములు భక్షించిన పక్షి కుక్షికి ఒక భక్షము లక్ష్యమా'లో అలంకారము. ( 2 )
   1) లాటానుప్రాసము 2) వృత్త్యనుప్రాసము
   3) యమకము 4) ముక్తపద గ్రస్తము
7. పద్యంలో గాని వాక్యంలో గాని రెండక్షరములు/ వ్యవధానముగా లేకుండా ప్రయోగించబడినచో అది ( 3 )
   1) లాటానుప్రాసము 2) వృత్త్యానుప్రాసము
   3) ఛేకానుప్రాసము 4) యమకము
8. 'కందర్ప దర్పదములగు సుందర దరహాసరుచులు'లో అలంకారము ( 1 )
   1) ఛేకానుప్రాసము 2) లాటానుప్రాసము
   3) యమకము 4) ముక్తపదగ్రస్తము
9. అర్థ భేదము లేక తాత్పర్య భేదము కల్గునట్లు ఒక పదము రెండు సార్లు ప్రయోగించబడినచో అది ( 2 )
   1) యమకము 2) లాటానుప్రాసము
   3) ముక్తపదగ్రస్తము 4) అంత్యానుప్రాసము



www.osmanian.com